RNI NO .TGTEL/25/A4366

E69 NEWS

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు

విలేకరులు కావలెను

తెలుగు గళం దినపత్రికలోపని

చేయుటకు నియోజక వర్గాల వారీగా

విలేకరులు కావలెను వాట్సప్ నెం:

9959812941- 9949356387

PUBLISHED: TELANGANA | సంపుటి: 01 | సంచిక: 16 | మంగళవారం, 02 డిసెంబర్, 2025 | ఎడిటర్: రాయపర్తి భానుప్రసాద్ | పేజీలు: 8 | వేల: 05/-



## మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్

### డీకే శివకుమార్

కర్ణాటక లో సీఎం మార్పు వివాదం ముదరడంతో ఇటీవల కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యం చేసుకుని సీఎం సిద్ధరామయ్య డిప్యూటీ సీఎం డికె శివకుమార్ మధ్య బ్రేక్‌ఫాస్ట్ మీట్ ఏర్పాటు చేసింది. ఆ మీటింగ్ ఎందుకు జరుపుకోవాల్సి వచ్చిందనే విషయాన్ని డీకే శివకుమార్ తాజాగా వెల్లడించారు.మీడియా ఒత్తిడి కారణంగానే తాము కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మీరు సిద్ధరామయ్యను ఎప్పుడు బ్రేక్‌ఫాస్ట్‌కు ఆహ్వానిస్తున్నారు? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. అది తమ ఇద్దరికి సంబంధించిన విషయమని చెప్పారు. కాగా అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు ఆహ్వానించారు.కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు విషయంలో గత కొన్ని రోజుల నుంచి విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ తాజాగా స్పందించారు.

## తిరుపతిలోని హోటళ్లకు బాంబు బెదిరింపులు

**వుదయం, తిరుపతి**

తిరుపతిలోని పలు హోటళ్లకు మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. హోటళ్ల యజమానులు పోలీసులకు సమాచారం అందించారు. కపిలతీర్థం వద్ద ఉన్న రెండు హోటళ్లకు బెదిరింపు మెయిల్స్ రాగా అప్రమత్తమైన హోటళ్ల నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు.బాంబు స్క్వాడ్ ,డాగ్ స్క్వాడ్‌లతో హోటళ్ల వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. పోలీసులు హోటళ్లలో ఉన్న అనుమానితులను ప్రశ్నించారు. కొన్ని రోజుల క్రితం కలెక్టరేట్ కార్యా లయం, తిరుమల,తిరుపతి దేవస్థానం , రైల్వే స్టేషన్‌కు బెదిరింపులు మెయిల్స్ రాగా తనిఖీలు చేశారు.

## రెండు నెలల్లో ఏఐ యూనివర్సిటీ ప్రారంభం

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి


ప్రపంచంలోని అత్యుత్తమ యూనివర్సిటీల సాంకేతిక సహకారంతో మరో రెండు నెలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. సాఫ్ట్ వేర్ రంగంలో పనిచేస్తున్న ఇంజనీర్లు, చదువులు పూర్తి చేస్తున్న విద్యార్థులకు దీని ద్వారా నూతన నైపుణ్యాల్లో శిక్షణ అందిస్తామని తెలిపారు. సోమవారం నాడు ఆయన కోవాసెంట్ ఏఐ ఇన్నోవేషన్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం 500 మంది ఇంజనీర్లు పనిచేస్తున్న కోవాసెంట్ మరో రెండేళ్లలో 3000 మంది ప్రతిభావంతులను ఉద్యోగావకాశాలు కల్పిస్తుందని శ్రీధర్ బాబు చెప్పారు. ఏఐ సాంకేతిక దూకుడుతో కోడింగ్ లో ఉన్నవారు ఇతర ప్లాట్ ఫారాల్లో పనిచేస్తున్న వారు నైపుణ్యాలను పెంచుకోక తప్పని పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. వారందరికి ఏఐ యూనివర్సిటీ ద్వారా రీస్కిల్, అప్ స్కిల్స్ అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కోవాసెంట్ ఛైర్మన్ సి.వి. సుబ్రమణ్యంను ప్రత్యేకంగా ప్రశంసించారు. 18 మంది ఉద్యోగులతో దశాబ్దాల క్రితం సిగ్నిటీ పేరుతో సాఫ్ట్ వేర్ కంపెనీని ప్రారంభించిన ఆయన ఇవ్వాళ వేల మంది సిబ్బందితో ప్రపంచస్థాయి సంస్థగా కోవాసెంట్ ను తీర్చిదిద్దారని చెప్పారు. టెక్నాలజీ అంటే సిలికాన్ వ్యాలీ, ప్రపంచ ప్రొడక్షన్ సెంటర్ గా చైనాలోని షెంజెన్, క్రమశిక్షణ, సుపరిపాలన కలిగిన దేశంగా సింగపూర్ ల గురించి చెబ్తారని, ఈ మూడు లక్షణాలు కలగలిసిన




నగరంగా హైదరాబాద్ రూపొందుతోందని తెలిపారు. ఇక్కడ ఉన్న అనుకూల పర్యావరణం దేశంలో మరెక్కడా లేదని పేర్కొన్నారు. 'అత్యధిక సంఖ్యలో గ్లోబల్ సామర్థ్య కేంద్రాలున్న నగరంగా అగ్రస్థానంలో నిల్చింది. ప్రపంచంలోని దిగ్గజ బ్యాంకింగ్, ఆర్థిక సంస్థలు జిసిసిల ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నాయి. లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయ ప్రగతిని సాధించాం. దేశంలో తయారయ్యే వ్యాక్సిన్లలో మూడో వంతు ఇక్కడే తయారవుతున్నాయి. హెల్త్ కేర్ ఇన్నోవేషన్ సెంటర్లు ఏర్పాటవుతున్నాయి. సమావేశంలో కోవాసెంట్ ఛైర్మన్ సుబ్రమణ్యం, ఐటీ, ఇండస్ట్రీస్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, యుకె డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ వయన్ ఓవేన్లు పాల్గొన్నారు.

## తీవ్రమైన అంశాలపై చర్చ కోరితే డ్రామా ఎలా అవుతుంది..?

### ప్రియాంకాగాంధీ



చట్టసభల్లో డ్రామాలు ఆడవద్దని, టిప్స్ ఇస్తానని ప్రధాని నరేంద్ర మోదీ విసిరిన వ్యంగ్యాస్త్రాలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ వాద్రా స్పందించారు. సమావేశాల్లో భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణ ఢిల్లీ కాలుష్యం వంటి తీవ్రమైన అంశాలను లేవనెత్తడం డ్రామా ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు.ఎన్నికల నిర్వహణలో అవకతవకలు, ఎస్ఐఆర్, కాలుష్యం వంటివి తీవ్రమైన అంశాలని, వాటిని చర్చిద్దామని ప్రియాంకాగాంధీ అన్నారు. సీరియస్ అంశాలపై చర్చ లేకపోతే పార్లమెంట్ దేనికి..? అని ఆమె ప్రశ్నించారు. ఆయా అంశాలపై మాట్లాడటమేమీ డ్రామా కాదని, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య చర్చలకు అనుమతించకపోవడమే డ్రామా అని వ్యాఖ్యానించారు.ఇదిలావుంటే ప్రధాని మోదీ పార్లమెంట్ వేదికగా ప్రజాసమస్యలపై చర్చించడానికి బదులు మరోసారి నాటకీయ ప్రసంగం చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. కాంగ్రెస్ రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉంటుందని చెప్పారు. సోమవారం శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలో ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు.

# నాణ్యతా ప్రమాణాలు పాటించండి



- నిర్దేశిత సమయంలో పనులు పూర్తికావాలి
- ఆచార సంప్రదాయాలను పాటించాలి
- మేడారం అభివృద్ధి పనులపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

మేడారం అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులు, ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని.. ఏ మాత్రం పొరపాట్లు దొర్లినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. మేడారం అభివృద్ధి పనులపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. రాతి పనులతో పాటు రహదారులు, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గద్దెల చుట్టూ భక్తుల రాకపోకలకు సంబంధించిన మార్గాలు, భక్తులు వేచి చూసే ప్రదేశాలు ఇలా ప్రతి ఒక్క అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు సూచనలు చేశారు. పనులు సాగుతున్న తీరుపై ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను పరిశీలించిన ముఖ్యమంత్రి పలు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖ, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, స్థపతి శివనాగిరెడ్డి సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. అభివృద్ధి పనుల్లో ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలకు పెద్ద పీట వేయాలని సీఎం తెలిపారు. నిర్దేశిత సమయంలోనే అభివృద్ధి పనులు పూర్తి కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆర్ అండ్ బీ ఈఎన్సీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయండి

### హడ్కో ఛైర్మన్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠను కోరారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో కులశ్రేష్ఠ సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం హడ్కో ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూర్, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై ముఖ్యమంత్రి... హడ్కో ఛైర్మన్‌ల మధ్య చర్చ సాగింది. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్చన్) అంశాన్ని సీఎం హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై హడ్కో ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టులకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామని హడ్కో ఛైర్మన్ సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేశారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు వేగంగా మంజూరు చేయాలని సీఎం కోరగా ఛైర్మన్ కులశ్రేష్ఠ సానుకూలంగా స్పందించారు. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న భారత్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సీఎం ముఖ్య కార్యదర్శి కే.ఎస్.శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్, హడ్కో రీజినల్ చీఫ్ పి.సుభాష్ రెడ్డి, హడ్కో జాయింట్ జనరల్ మేనేజర్లు ఆశీష్ గుండాల, సయ్యద్ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు



- వార్ రూమ్ నుంచి ఎప్పటికప్పుడు సమీక్షిస్తాం
- అన్ని శాఖలు తమ పురోగతిపై రిపోర్టులు పంపాలి
- వీడియో కాన్ఫరెన్సులో సీఎస్ రామకృష్ణారావు ఆదేశాలు

ఈనెల 8, 9 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, సబ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సి.ఎం. ఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి తదితర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ సమ్మిట్ లో పాల్గొనే ప్రముఖులకు, దేశ, విదేశీ అతిథులకు ఆహ్వానాలు పంపించడం జరుగుతోందని, ఈ సమ్మిట్ కు హాజరయ్యే వారికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లను చేయాలని అన్నారు. ఈ సమ్మిట్ ఏర్పాట్లపై ప్రత్యేకంగా ప్రజా భావన్ లో వార్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహిచే అతిపెద్ద సమ్మిట్ లో రాష్ట్రానికి చెందిన అన్నిశాఖలు తమ పురోగతిని షో కేస్ చేయాలన్నారు. ప్రధానంగా ప్లీనరీ, ముఖ్యమంత్రి చేత వన్ టు వన్ సమావేశాలు, వివిధ సంస్థలచే ఎం.ఓ.యూ. లనే ప్రధాన అంశాలుంటాయని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ లో పెద్ద ఎత్తున ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉన్నాయని పేర్కొన్నారు. డిసెంబర్ 13 తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13 న ఉప్పల్ స్టేడియంలో ఫుట్ బాల్ మ్యాచ్ తో ముగుస్తుందని వెల్లడించారు.

## డిసెంబర్‌లో 18 రోజులు బ్యాంకులు బంద్

- మొబైల్, ఇంటర్‌నెట్, యూపీఐ సర్వీసులు యధాతథం
- వివరాలు వెల్లడించిన రిజర్వ్ బ్యాంకు




ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మరో నెల ముగిసిపోయింది. డిసెంబర్‌లో దాదాపు 18 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. ఈ మేరకు ఆర్బీఐ బ్యాంకుల సెలవులకు సంబంధించిన జాబితాను విడుదల చేసింది. ప్రతి నెలా బ్యాంకులకు సెలవులు ఉండే విషయం తెలిసిందే. ఏవైనా ఆర్థిక సంబంధిత పనుల కోసం వెళ్లేవారు ఏయే రోజుల్లో బ్యాంకులు పని చేస్తాయో.. సెలవులుంటాయో తెలుసుకోవడం మంచిది. సాధారణ సెలవులతో పాటు పండుగ సెలవులు కలుపుకొని 18 రోజులు సెలవులు ఉండనున్నాయి. అయితే, బ్యాంకులు మూసి ఉన్నా మొబైల్, ఇంటర్‌నెట్, యూపీఐ సర్వీసులు నిరంతరాయంగా పని చేయనున్నాయి. వీటితో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. నగదు ఉపసంహరణ కోసం ఏటీఎంలు అందుబాటులో ఉండనున్నాయి. పలు బ్యాంకులు క్యాష్ డిపాజిట్ కోసం మెషిన్లను సైతం అందుబాటులో ఉండగా.. వీటితో అకౌంట్‌లో డబ్బులు చేసుకునే వీలున్నది. కొన్ని సేవల కోసం బ్యాంకులకు వెళ్లే అవసరం ఉంటుంది. అలాంటి సమాచారం సెలవుల గురించి సమాచారం ఉంటే.. ముందస్తుగానే పనులు చేసుకునే వీలు కలుగుతుంది.

### సెలవుల జాబితా ఇదే..

**డిసెంబర్ 1:** అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ రాష్ట్ర అవరతణ దినోత్సవం సందర్భంగా సెలవు

**డిసెంబర్ 3:** సెయింట్ జేవియర్ పండుగ సందర్భంగా గోవాలో సెలవు.

**డిసెంబర్ 7:** ఆదివారం కావడంతో దేశవ్యాప్తంగా హాలీడే.

**డిసెంబర్ 12:** సంగ్మా పుణ్యతిథి నేపథ్యంలో మేఘాలయలో బ్యాంకుల బంద్.

**డిసెంబర్ 13:** రెండో శనివారం కావడంతో హాలీడే.

**డిసెంబర్ 14:** ఆదివారం కావడంతో దేశవ్యాప్తంగా బ్యాంకుల మూసివేత.

**డిసెంబర్ 18:** ఉసోసో థామ్ పుణ్యతిథి సందర్భంగా మేఘాలయలో హాలీడే.

**డిసెంబర్ 19:** విముక్తి దినోత్సవం సందర్భంగా గోవాలో బ్యాంకులకు సెలవు.

**డిసెంబర్ 20 :** లూసూంగ్, నామ్సూంగ్ పండుగ సందర్భంగా సిక్కింలో బ్యాంకుల మూసివేత.

**డిసెంబర్ 21:** ఆదివారం సందర్భంగా బ్యాంకులు బంద్.

**డిసెంబర్ 22:** లుసూంగ్, నామ్సూంగ్ పండుగల సందర్భంగా సిక్కింలో హాలీడే.

**డిసెంబర్ 24 :** క్రిస్మస్ ఈవ్ సందర్భంగా నాగాలాండ్, మేఘాలయలో బ్యాంకుల మూసివేత.

**డిసెంబర్ 25:** క్రిస్మస్ సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు హాలీడే.

**డిసెంబర్ 26 :** క్రిస్మస్ సందర్భంగా మిజోరాం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో సెలవులు.

**డిసెంబర్ 27:** నాలుగో శనివారం సందర్భంగా బ్యాంకులకు సెలవులు.

**డిసెంబర్ 28:** ఆదివారం కావడంతో బ్యాంకుల మూసివేత

**డిసెంబర్ 30 :** యుకియాంగ్ నంగ్బా పుణ్యతిథి నేపథ్యంలో మేఘాలయలో సెలవులు.

**డిసెంబర్ 31:** న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మిజోరాం, మణిపూర్‌లో హాలీడే.

## డిజిటల్ అరెస్టు స్కామ్ కేసుల్లో..

# దర్యాప్తు వేగంగా చేపట్టాలి



### సీబీఐని ఆదేశించిన సుప్రీంకోర్టు

సుప్రీంకోర్టు ఇవాళ సంచలన ఆదేశాలు జారీ చేసింది. డిజిటల్ అరెస్టు స్కామ్ కేసుల్లో .. దర్యాప్తు చేపట్టాలని సీబీఐని ఆదేశించింది. అవినీతి కోణంలోనూ స్వేచ్ఛగా దర్యాప్తు చేపట్టవచ్చు అని కోర్టు తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. సైబర్ నేరగాళ్లకు చెందిన మ్యూల్ అకౌంట్ల అంశంలో బ్యాంకుల పాత్రను కూడా ప్రశ్నించేందుకు సీబీఐకి కోర్టు అధికారాలు జారీ చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చి ఈ కేసులో స్పందించారు.ఇప్పటి వరకు జరిగింది చాలు అని, డిజిటల్ అరెస్టు స్కామ్‌లను తక్షణమే సీబీఐ దర్యాప్తు చేయాలని ధర్మాసనం కోరింది. ఇప్పటి వరకు బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు 3 వేల కోట్ల అక్రమాలకు పాల్పడినట్ల సుప్రీంకోర్టుకు కేంద్రం వెల్లడించిన విషయం తెలిసిందే. డిజిటల్ అరెస్టులపై దాఖలైన సుమోటో కేసులో ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. నకిలీ అకౌంట్లను గుర్తించేందుకు ఏఐ మెషీన్ టూల్స్ పట్ల అవగాహన కల్పించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సుప్రీం కోరింది.అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన సైబర్ క్రైం యూనిట్లు సమర్థవంతంగా పనిచేయాలని, ఎటువంటి అవరోధాలు ఎదురైనా కోర్టుకు తెలియజేయాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ-మెయిల్ ద్వారా సమాచారన్ని చేరవేయవచ్చు అని కోర్టు చెప్పింది. విదేశాల్లో ఉన్న నేరస్థులను పట్టుకునేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కూడా కోర్టు సూచించింది.

### కృత్రిమమేధను ఎందుకు వాడట్లేదు

- సైబర్ నేరస్థుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయడం కోసం
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

సైబర్ నేరస్థుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయడం కోసం కృత్రిమమేధ ను ఎందుకు వాడట్లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాని సోమవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. డిజిటల్ అరెస్టు కేసుల విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసుల్లో పాన్ ఇండియా స్థాయిలో ఒకేతరహాలో దర్యాప్తు ఉండాలని సూచించింది. ఈ కేసులలో సీబీఐ విచారణకు సమ్మతి తెలియజేయాలని పశ్చిమబెంగాల్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు సుప్రీంకోర్టు సూచనలు చేసింది. కాగా, గత కొంతకాలంగా దేశంలో డిజిటల్ అరెస్టులు కలకలం సృష్టిస్తున్నాయి. తాము ప్రభుత్వ అధికారులమంటూ నేరగాళ్లు ఆడియో, వీడియో కాల్స్ చేసి, బాధితులను భయపెట్టి, డిజిటల్ అరెస్టు చేస్తున్నారు.బెదిరించి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. డిజిటల్ అరెస్టు కారణంగా తాను రూ.కోటి కోల్పోయానని హర్యానాకు చెందిన ఓ వృద్ధ మహిళ వేసిన కేసుపై గత కొన్నిరోజులుగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది.

## సంపాదకీయం

# ఎస్ఐఆర్ పై నిరాసనలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటిషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో  ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బీహార్‌లో ఏ విధంగా అనేక లోపాలతో ఈ ప్రక్రియ సాగిందో ఇప్పుడు మిగతా రాష్ట్రాల్లోనే అదే తీరులో సాగుతుండటం గమనార్హం. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో  ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే.కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి.  బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. అసలు ఎన్యూమరేషన్ విధానం రాజ్యాంగ సమ్మతి పొందిందా లేదా? సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు.

అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

# విటీ లీక్స్ ట్రంప్ దిగజారుడు!

మరో మూడు నెలలు గడిస్తే ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ఐదవ సంవత్సరంలో ప్రవేశిస్తుంది. అమెరికా,దానితో చేతులు కలిపిన ఇతర నాటో దేశాలు అనుసరిస్తున్న వైఖరి వలన ఉక్రేనియన్లు ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రానున్న రోజుల్లో మరింతగా అక్కడి పరిస్థితి దిగజారటం తప్ప మెరుగయ్యే అవకాశాలు కనిపించటం లేదు. అమెరికా ముందుకు తెస్తున్న శాంతి చర్చల అజెండాను ఎవరూ అంగీకరించటం లేదు. ఎందుకంటే ట్రంప్ ఒక వ్యాపారిగా అమెరికా ప్రయోజనాలను చూస్తున్నాడు తప్ప పరిష్కారానికి పని చేయటం లేదు. ఇదిలా ఉండగా ట్రంప్ దూత స్టీవ్ విట్‌కాఫ్ అక్టోబరు 14వ తేదీన రష్యన్ ప్రతినిధులతో జరిపిన సంభాషణను లీక్ చేశారు. ట్రంప్ ఆగ్రహానికి గురైన బ్లూమ్‌బెర్గ్ దాన్ని ప్రచురించింది. ఈ ఉదంతాన్ని "విటీ" లీక్స్‌గా వర్ణిస్తున్నారు. ట్రంప్‌ను వ్యతిరేకించే వారి హస్తం దీని వెనుక ఉందని వేరే చెప్పనవసరం లేదు. ఎవరు అన్నది తేలక ట్రంప్ యంత్రాంగం కాళ్లు తొక్కుకుంటున్నది.చర్చలను వ్యతిరేకించే వారెవరో ఈ పనిచేశారు. సంభాషణలను ఎవరో వింటున్నారు, ఎవరో బయటపెడుతున్నారు, మేమైతే కాదు అని రష్యా ప్రతినిధులు స్పష్టం చేశారు.సాధారణంగా గూఢచార సంస్థలు ఇలాంటి ఫోన్ కాల్స్‌ను వింటుం టాయి, అవసరాన్నిబట్టి సంభాషణలను లీక్ చేస్తాయి. శాంతి ప్రతిపాదనలపట్ల సుముఖంగా లేని ఉక్రెయిన్ కూడా ఈ పని చేసి ఉండవచ్చని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. గాజా ఒప్పందంగురించి ట్రంప్‌ను పొగడాలని, అలాగే ఉక్రెయిన్ నేత జెలెన్‌స్కీ అమెరికాకు శాంతి ప్రతిపాదనతో వచ్చినపుడు తమ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తేట్లుగా పుతిన్‌కు నచ్చ చెప్పాలని విట్‌కాఫ్ కోరినట్లు దానిలో ఉంది. దాన్లో తప్పే ముంది ఎదుటివారిని ఉబ్బించాలంటే అదొక ఉత్తమశ్రేణి ప్రక్రియ అని ట్రంప్ కుమారుడు సమర్ధించాడు. పొగడ్తల కోసం ట్రంప్ ఎంతకైనా దిగజారతాడన్నది ఈ ఉదంతం వెల్లడించింది. బయటకు వచ్చిన సంభాషణ అంశాలపై అధ్యక్ష భవనం మౌనందాల్చింది. ప్రతిపాదనలన్నీ రష్యాకు అనుకూలంగా ఉన్నాయని, విట్‌కాఫ్ నమ్మదగిన వ్యక్తికాదు, చర్చలకు అతగాడు నాయకత్వం వహించటాన్ని అంగీక రించం, రష్యాకు అమ్ముడు పోయిన ఏజెంట్, అతడిని పదవి నుంచి తొలగించా లంటూ రిపబ్లికన్ ఎంపీలు ధ్వజమెత్తారు.అసలే తమను పక్కన పెడుతున్నాడని ట్రంప్ మీద గుర్రుగా ఉన్న ఐరోపా దేశాల్లో ట్రంప్ ప్రతిపాదనలు, తీరు ఆగ్రహాన్ని కలిగించాయి. అవి రష్యాకు లొంగిపోవటం తప్ప వేరు కాదని మండిపడుతున్నాయి. ప్రస్తుతం ఐరోపా దేశాల్లో ఉన్న రష్యా ఆస్తులను స్తంభింప చేశారు.వాటిని అమ్మి ఉక్రెయిన్ పునరుద్ధరణకు ఖర్చు చేయాలన్న ప్రతిపాదన ఉంది. వాటి నుంచి వంద బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తే ఐరోపా దేశాలు మరోవంద బిలియన్ డాలర్లు సమకూర్చాలని, ఈ మొత్తం వ్యవహారాన్ని అమెరికా పర్యవేక్షించాలని, వచ్చే లాభంలో సగం అమెరికాకు చెందేట్లు ప్రతిపాదన ఉంది. రష్యా ఆస్తులను అమెరికా కొట్టేయటం, లాభపడటం తప్ప తమకు ఒరిగేదేముందంటూ ఐరోపా ధనిక దేశాలు గట్టిగా వ్యతిరేకించటంతో 28అంశాల నుంచి తొలగించారని చెబుతున్నారు. ట్రంప్ అల్లుడు జారెడ్ కుషనర్, విట్‌కాఫ్ కలసి రూపొందించిన ఈ అంశాలను 19కి కుదించారు. చర్చల గురించి అమెరికా, ఉక్రెయిన్ ఆశాభావం వెల్లడిస్తున్నప్పటికీ రష్యా వైపు నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేదు.మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న డాన్‌బాస్ ఇతర ప్రాంతాలన్నింటినీ ఉక్రెయిన్ వదులుకోవాల్సి ఉంటుంది. నాటోలో సభ్యత్వం పొందేందుకు అవకాశం లేదు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా హామీగా ఉంటుంది, అయితే అందుకయ్యే ఖర్చును ఉక్రెయిన్ భరించాలి. ఇరుగుపొరుగు దేశాల మీద రష్యా సైనిక చర్యలకు పూనుకోకూడదు. ఉక్రెయిన్ మిలిటరీపై పరిమితి విధించాలి. లక్షకంటే ఎక్కువ ఉండకూడదని రష్యా చెబుతున్నట్లు, ఆరు లక్షలని అమెరికా, కాదు ఎనిమిది లక్షలని ఉక్రెయిన్, ఐరోపా దేశాలు చెబుతున్నట్లు వార్తలు వచ్చాయి. సంప్రదింపుల నుంచి తమను మినహాయిస్తున్నట్లు భావిస్తున్న ఐరోపా ఈ3 దేశాలుగా పిలుస్తున్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నాయి.నాటోలో చేరే స్వేచ్ఛఉక్రెయిన్‌కు ఉండాలని చెబుతున్నాయి. ఒప్పందానికి పుతిన్ సిద్ధంగా ఉన్నారా లేదా అన్నది సహజంగానే తలెత్తే ప్రశ్న.మిలిటరీ చర్యను కొనసాగించటం పుతిన్‌కూ ఇబ్బందే కనుక తమకు అనుకూలంగా ఉండే ఒప్పందాన్ని అంగీకరిస్తాడని వేరే చెప్పనవసరం లేదు. రష్యాకు అనుకూల అంశాలను పశ్చిమదేశాలు ఎలాగూ అంగీకరించవు గనుక తానెందుకు ముందుగా బయటపడాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఉక్రెయిన్ సంక్షోభంలో పూర్తిగా దిగిన రష్యాకు కొత్తగా వేసే చలేమీ లేదు. గౌరవప్రదంగా ఎలా బయట పడాలన్నదే అమెరికా, ఐరోపా ముందున్న సమస్య. వర్తమానంలో ఇలాంటి విపత్కర పరిస్థితిలో సామ్రాజ్యవాద దేశాలు ఏ అంశంలోనూ ఇరుక్కోలేదంటే అతిశయోక్తి కాదు!

# రెండేళ్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ సాఫల్య వైఫల్యాలు



తెలంగాణ రాష్ట్ర రాజకీయం 2023 ఎన్నికలతో మరో మలుపు తిరిగింది. దశాబ్దకాలం ఒక్క పార్టీ ఆధిపత్యాన్ని ముగిస్తూ, 'ప్రజల పాలన%-%ప్రజలతోనే' అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల వేళ వెలువరించిన ఆరు ముఖ్య హామీలు, రాష్ట్ర పరిపాలనపై "పూర్తి పారదర్శకత" వాగ్దానం, పాత అవినీతి వ్యవస్థలను కూల్చి కొత్త పరిపాలనా సంస్కృతి నెలకొల్పుతామన్న సంకల్పంఈ అన్నింటి మధ్య ప్రజల్లో అపారమైన ఆశలు పెరిగాయి. రెండు సంవత్సరాలు గడిచిన ఈ సమయంలో ప్రభుత్వం వాగ్దానాలు ఎంతవరకు నెరవేర్చింది, ప్రజల జీవన ప్రమాణాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి, ఆర్థిక వ్యవస్థ ఎంతవరకు నిలబడింది, పరిపాలనా యంత్రాంగం ప్రభుత్వ దిశకు ఎంతవరకు అనుగుణంగా నడిచింది, మంత్రివర్గం%-%అధికార యంత్రాంగం మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి, రాజకీయ వాతావరణం ప్రభుత్వం పనితీరుకు ఎలా ప్రభావం చూపింది అనే ప్రశ్నలు ఇప్పుడు రాష్ట్ర ప్రజా చర్చల కేంద్రంగా మారాయి. వాస్తవానికి 2023 డిసెంబర్‌లో తెలంగాణ ప్రజలు రాజకీయ మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఆశలు%-%ఆకాంక్షల తుఫానులో అధికార బాధ్యతలు చేపట్టింది. పది ఏళ్ల తర్వాత మారిన పాలన తీరు ఎలా ఉంటుందన్న ఉత్కంఠ, అమలు చేయవలసిన హామీల భారంతో మొదటి రోజే ప్రభుత్వం తన వేగాన్ని ప్రదర్శించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సేవలను అమలు చేయడం ప్రజల్లో విస్తృత స్పందనను తెచ్చింది. ఒకేసారి మహిళా భద్రత, ఆర్థిక స్వయం శక్తి, వృత్తి%-%విద్యావకాశాలపై ఈ పథకం ప్రభావం గురించి రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. రాబోయే నెలల్లో ఈ పథకాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టామని ప్రభుత్వం ప్రకటించినా, రవాణా సంస్థలపై పెరిగిన ఆర్థిక భారం బడ్జెట్‌పై ఒత్తిడిని ఉంచింది. ఇదే సమయంలో ఆరోగ్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం వలన వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని ప్రజా వర్గాలు అనుకున్నా, కార్పొరేట్ హాస్పిటళ్ల వాటా పెరిగి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి వేగం తగ్గిందని నిపుణులు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది కొరత, పరికరాల నిర్వహణ సమస్యలు, దూర ప్రాంతాల్లో వైద్య సేవల లోపం ఇంకా సవాలుగా మిగిలాయి.రైతుల విషయంలో ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీని అమలు చేస్తామని పునరుద్ఘాటించి, దశలవారీగా చర్యలు ప్రారంభించినా, మొత్తం రుణభారం, వడ్డీ పెరుగుదల, మార్కెట్ ధరల్లో అనిశ్చితి, ఇనుమడించిన వర్షాభావం వంటి అంశాలు రైతు సంక్షోభాన్ని పూర్తిగా తగ్గించలేదు. కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళం, చెల్లింపుల ఆలస్యం, ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించే విధానాలపై ప్రభుత్వం%-%రైతుల మధ్య పలు సందర్భాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. విద్యా రంగంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. పలు పాలనా నిర్ణయాలు ఆలస్యం కావడం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం, ప్రైవేట్ కాలేజీల్లో అకాడమిక్ కార్యకలాపాల నిలుపు, విద్యార్థుల నిరసనలు విద్యా వాతావరణాన్ని అస్థిరం చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సిబ్బంది కొరత, మౌలిక వసతుల ఆలస్యం, ఉన్నత విద్యాసంస్థల్లో ఉద్యోగాల స్తోమత లేకపోవడం వల్ల యువతలో నిరాశ పెరిగింది.ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం పలు నోటిఫికేషన్లు విడుదల చేసినప్పటికీ, గ్రూప్ పరీక్షల పునరావృత సమస్యలు, ప్రశ్నాపత్రాల లీకులు, కోర్టు కేసులు, ఎంపిక ప్రక్రియల ఆలస్యం వల్ల నిరుద్యోగ యువతలో అసంతృప్తి మరింత గాఢమైంది. నిరుద్యోగ భృతిపై ఎన్నికల హామీ ఇప్పటికీ అమలు దిశలో స్పష్టతను సాధించక పోవడం కూడా ప్రభుత్వంపై విమర్శలకు కారణమైంది. ఆర్థిక రంగంలో పూర్వ ప్రభుత్వపు భారీ అప్పులు, పెద్ద ప్రాజెక్టుల నిర్వహణ భారం, కొత్త సంక్షేమ పథకాల ఖర్చులు, కౌలు రైతులకు మద్దతు చర్యలు రాష్ట్రానికి భారంగా మారాయి. ఆదాయ వనరులు పెంచడంలో ప్రభుత్వం కలిగి ఉన్న ప్రణాళికలు స్పష్టంగా ప్రకటించక పోవడం వల్ల ఆర్థిక స్థితిపై ప్రతిపక్ష విమర్శలు ఉధృతమయ్యాయి.పాలనా వ్యవస్థలో అధికారులు%-%మంత్రుల మధ్య సమన్వయం లోపించడం, ఫైళ్ల నిల్వ, అనేక విభాగాల్లో నిర్ణయాల ఆలస్యం, అకస్మాత్తుగా తీసుకునే ప్రకటనలు, అమలులో కనబడే వ్యవస్థ లోపాలు ప్రభుత్వంపై ప్రత్యేక దృష్టి ఆకర్షించాయి. ముఖ్యంగా అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం పదేపదే స్పందించినా, వివిధ శాఖల్లో నియామకాలు%-%టెండర్లపై వస్తున్న విమర్శలు అధికార ప్రతిష్ఠను దెబ్బతీసాయి. భద్రతా వ్యవస్థ, శాంతిభద్రతల నిర్వహణలో పోలీసులు నిష్పక్షపాత ధోరణిని కోల్పోయారని ప్రతిపక్షం తరచూ విమర్శించింది. మత%-%జాతి ఆధారిత ఉద్రిక్తతలు పెరిగాయని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. పట్టణాభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, నీటి సరఫరా, మురుగు వ్యవస్థల సంస్కరణలపై దిశా నిర్దేశం లేకపోవడం కూడా హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రజలను ఇబ్బందుల్లో ఉంచింది.అదే సమయంలో ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రశంసలు పొందాయి. పల్లె పట్టణాల్లో అభివృద్ధి పనులకు అనేక నిధులు కేటాయించడం, పాడి పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే చర్యలు, డిజిటల్ సేవల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక యూనివర్సిటీలు వంటి నిర్ణయాలు ప్రభుత్వానికి పాజిటివ్‌గా మారాయి. ముఖ్యంగా సంక్షేమం అభివృద్ధి అనే ద్వంద్వ ధోరణిలో ప్రభుత్వం తన గుర్తింపును నెలకొల్పేందుకు చేసిన ప్రయత్నాలు కనిపించాయి.మొత్తంగా రెండు సంవత్సరాల పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్పష్టమైన విజయాలు, ప్రాముఖ్యమైన లోపాలు రెండూ కలిసిన మిశ్రమ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు అమలు దశకు చేరక పోవడం వల్ల ప్రజలలో ఆశావహ భావనతో పాటు ఆందోళన కూడా పెరిగింది. పరిపాలనా శైలి, ఆర్థిక నిర్వహణ, వ్యవసాయ%-%విద్యా%-%ఉద్యోగ వ్యవస్థల సంస్కరణ, నగరాభివృద్ధిఇవన్నీ రాబోయే సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి ప్రధాన పరీక్షలు. ప్రజల అంచనాలు మరింత పెరిగిన తరుణంలో ప్రభుత్వం తన పనితీరును బలోపేతం చేసుకోవాల్సిన అవసరం అత్యవసరమైంది.

రెండేళ్ల పాలన రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసినా, ఆ దిశలో సుస్థిరమైన అడుగులు వేయాల్సిన బాధ్యత మాత్రం ఇప్పుడు మరింత భారంగా అధికారంపై నిలిచింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## రసాయన ఆయుధాలు జీవ వైవిధ్య వినాశనాలు

మొదటి ప్రపంచ యుద్ధంలో విచక్షణారహితంగా వినియోగించిన రసాయన ఆయుధాల విధ్వంసం కారణంగా లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం జరిగింది. ఇలాంటి రసాయన ఆయుధాల వినియోగాన్ని పలు దేశాలు వ్యతిరేకించడంతో రెండవ ప్రపంచ యుద్ధంలో అతి పెద్ద ముప్పు తప్పినట్లు అయ్యింది. రసాయన ఆయుధాలు వ్యక్తులను, జీవులను గుర్తించవు. అన్ని జీవజాతులపై రసాయన ఆయుధాల దుష్ప్రభావం పడడం, వాతావరణ కాలుష్యం ఎక్కువ కాలం ప్రభావితం కావడం జరుగుతుంది. 1993లో జరిగిన రసాయన ఆయుధాల సదస్సు జరగడంతో 1997లో ఒక అంగీకారానికి రావడం, మానవాళి మనుగడ కోసం ఏక పక్షంగా రసాయన ఆయుధాల ఉపయోగాన్ని వ్యతిరేకించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు రసాయన ఆయుధాల వాడకాన్ని తగ్గించడం లేదా నిషేధించడం జరగడంతో ప్రస్తుత సంక్షోభాల్లో అపార ప్రాణనష్టం తప్పినట్లు అయ్యింది.

రసాయన యుద్ధ బాధితుల జ్ఞాపకార్థ దినం  రసాయన ఆయుధాల వాడకంతో జరిగిన ప్రాణనష్టంతో పాటు జీవకోటి, పర్యావరణంపై దుష్ప్రభావం జరగడాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 నవంబర్ రోజు "రసాయన ఆయుధ బాధితుల (లేదా మరణించిన వారి) జ్ఞాపకార్థ దినం (డే ఆఫ్ రిమంబ్రెన్స్ ఫర్ ఆల్ ది విక్టిమ్స్ ఆఫ్ కెమికల్ వార్‌ఫేర్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించడం, వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. రసాయన ఆయుధాల దుష్ప్రభావాలను గమనించిన ఐరాస కూడా ఈ దినోత్సవాన్ని గుర్తించడం జరిగింది.

రసాయన ఆయుధాల వర్గీకరణ:

జీవ వ్యవస్థ పై రసాయన ఆయుధాల ప్రభావాన్ని ఆధారంగా చేసుకొని నర్వ్ ఏజెంట్లు, బ్లిస్టర్ ఏజెంట్లు, ఛోకింగ్ ఏజెంట్లు, బ్లడ్ ఏజెంట్లు లాంటివి ఉన్నాయి. అతి ముఖ్యమైన రసాయన ఆయుధాల్లో సరీన్, సోమన్, తబున్, మస్టర్డ్ గ్యాస్, లివిసైట్, నైట్రోజన్ మస్టర్డ్, ఫాస్‌జీన్, క్లోరిన్, హైడ్రోజన్ సైనైడ్, సయనొజెన్ క్లోరైడ్, అడమ్‌సైడ్ లాంటి అనేక రసాయనాలు వస్తాయి. విచక్షణాజ్ఞానం లేని రసాయన ఆయుధాలు మానవాళి సమూల వినాశనానికి హేతువులుగా మారుతున్న తరుణంలో వాటి వినియోగాన్ని నిషేధించడంతో పాటు పక్కాగా అమలు చేయడం మన కనీస కర్తవ్యం అని తెలుసుకుందాం. సంక్షోభాలకు చోటులేని ప్రపంచాన్ని నిర్మించడంతో పాటు పలు సంక్షోభాల్లో రసాయన ఆయుధాలను వాడటం నేరమని నియమాలు పెడదాం.

# భారతీయ ఒక రూపాయి నోటు చరిత్ర

భారత దేశంలో ఒక్క రూపాయి నోటు ముద్రణ ఎప్పుడు జరిగిందో తెలుసా? వందేళ్ల క్రితం బ్రిటిష్ ఇండియాలో మొదటిసారి రూపాయి నోటును ప్రవేశపెట్టారు. నవంబర్ 30, 1917న తొలి రూపాయి నోటును బ్రిటిష్ పాలకులు విడుదల చేశారని రికార్డులు చెబుతున్నాయి. 1917 నుంచి 2017 మధ్య 125 రకాల విభిన్న నోట్లను ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని డిజైన్‌ను కూడా 28సార్లు మార్చారు. సంస్కృత పదమైన రూప్యకం నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. రూపాయికి వంద పైసలు. బ్రిటిషు వారి కాలంలో రూపాయికి 16 అణాలు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు. భారతీయ కరెన్సీలో తొలిసారిగా వచ్చిన నోటు ఇదే. ఇంగ్లాండ్‌లో ఈ నోటును తొలిసారిగా ముద్రించారు. వాస్తవానికి1877లో  షిర్కార్ పేరిట కశ్మీర్లో రూపాయి నోటు జారీ చేశారు. తొట్ట తొలి రూపాయి నోటును 30 /11 / 1917న మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. దానిపై "%× జూతీశీఎఱంవ్ శీ జూఖఎ%" అని రాశారు. అప్పటి బ్రిటిష్ పాలకుడు ఐదో కింగ్ జార్జ్ ఫొటో నోటుపై ఒక వైపున  ఉండేది. తొలి రూపాయి నోటుపై ఎంఎంఎస్ గుబ్బే, ఏసీ మాక్‌వాట్టర్స్, హెచ్ డెన్నింగ్ అనే ముగ్గురు బ్రిటన్ ఆర్థిక కార్యదర్శుల సంతకాలు ఉండేవి. తెలుగు, ఉర్దూ సహా మొత్తం 8 భాషల్లో 'ఒక రూపాయి' అని నోటుకు మరోవైపు ముద్రించేవారు.  నిజాం రాజ్యంలో 1919లో రూపాయి నోటును విడుదల చేశారు. తర్వాత 1943, 1946 లోనూ వీటిని నైజాం మార్కెట్లో ప్రవేశపెట్టారు.స్వాతంత్ర్యం తర్వాత తొలి రూపాయి నోటును 1948లో జారీ చేశారు. దానిపై మలయాళం మినహా 8 భారతీయ భాషల్లో వన్ రూపీ అని రాశారు. ఈ నోటు పరిమాణం, రంగు కూడా అంతకు ముందు నోట్ల కంటే విభిన్నంగా ఉండేవి.  1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపాయి నోటు మీద మలయాళం భాషను కూడా చేర్చారు. 1948 నుంచి 60 రకాల రూపాయి నోట్లు, వేర్వేరు సీరియల్ నంబర్లతో దర్శనం ఇచ్చాయి. 1949 వరకూ పాకిస్థాన్‌లోనూ రూపాయి నోటు చలామణిలో ఉండేది. నాటి ఆర్థిక కార్యదర్శి కేఆర్కే మీనన్ సంతకం చేసిన ఈ నోటు మీద బ్లాక్ ప్రింట్ వేసి పాక్‌లో చలామణి చేసేవారు. తర్వాత 1949లో వీటిని రద్దు చేశారు. 1949లో కొత్త డిజైన్ ప్రవేశపెట్టారు. దీనిపై అశోకుడి సార్‌నాథ్ స్తూపంపై ఉన్న నాలుగు సింహాల గుర్తును ముద్రించారు. దీన్నే మరుసటి ఏడాది భారత అధికారిక చిహ్నంగా ప్రకటించారు. 1969లో గాంధీ స్మారకంగా రూపాయి నోటు మీద ఆయన చిత్రాన్ని ఉంచారు. 1970 వరకూ భారత కరెన్సీని దుబాయ్, బహ్రెయిన్, మస్కట్, ఒమన్ లాంటి పర్షియన్, గల్ఫ్ దేశాల్లో ఉపయోగించేవారు.  భారతదేశంలో అధికారక మారక ద్రవ్యంగా ఉపయోగించే వివిధ ద్రవ్య నోట్లలో ఒక రూపాయి నోటుకి ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో ఉపయోగించే ఒక రూపాయి నోటు మీద తప్ప, మిగతా అన్ని ద్రవ్య మారక నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటే ఒక రూపాయి నోటుపై మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటుంది. అలాగే రూపాయి నోటు మీద తప్ప, మిగతా నోట్లపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకం ఉంటే ఒక రూపాయి నోటు పై సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సంతకం ఉంటుంది. రెండు రూపాయలు లేదా అంతకన్నా ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలోకి రాగా ఒక రూపాయి నోట్లు భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంటాయి.రూపాయి నోటుపై ఒక రూపాయి అని తెలియజేసేలా రూపాయి నోటుకు ఒక వైపున (వెనుకవైపున) ఒక లేబుల్ గా భారతీయ భాషలలోని ముఖ్యమైన భాషలలో "ఒక రూపాయ" అని ముద్రించబడి ఉంటుంది. రూపాయి నోటు ముద్రితమైన తొలినాళ్ళలో "ఒక రూపాయ" అని వివిధ భాషలలో తెలియజేసే ఈ లేబుల్ పై తక్కువ భాషలలో ముద్రితమవగా, 1994 లో ముద్రణ నిలిపి వేసే నాటికి 13 భాషలకు చేరుకుంది.

రూపాయి నోట్ పై 1994 నాటికి ప్రత్యేక లేబుల్ పై ఒక రూపాయ అని చూపించే భాషలు 13, అయితే ఈ లేబుల్ లో అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు కనిపించదు, దీనిలో భారతీయ భాషలు మాత్రమే ఉంటాయి. కానీ మొత్తం మీద చూస్తే ఇంగ్లీషు అక్షరాలలో వ్రాసిన "%ూచీజు =ఖ-ూజుజు%" అనే అక్షరాలే హైలెట్ గా ఉంటాయి.

రూపాయి నోటు యొక్క భాషల పలక మీద "ఒక రూపాయ" అని వ్రాయబడిన (వ్రాయబడుతున్న) భారతీయ భాషలు - 1.అస్సామీ, 2.బెంగాలీ, 3.గుజరాతీ, 4.కన్నడ, 5.కాశ్మీరీ, 6.కొంకణి, 7.మలయాళం, 8.మరాఠీ, 9.నేపాలీ, 10.ఒరియా, 11.పంజాబీ, 12.సంస్కృతం, 13.తమిళం, 14.తెలుగు, 15.ఉర్దూ (ఈ భాషలు ఇంగ్లీషు అక్షరమాల అనుసరించి అక్షర క్రమంలో కూర్చబడినవి, వీటిలో కొంకణి, నేపాలీ భాషలు కొత్తగా చేర్చ బడ్డాయి.

## ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా: తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించిన విషయంపై తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. శిఖా గోయల్, సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర తదితర ఐపీఎస్ అధికారులను ఐఏఎస్ క్యాడర్లో ఎందుకు కొనసాగిస్తున్నారో డిసెంబర్ 10లోపు వివరణ ఇవ్వాలని హైకోర్టు చీఫ్ సెక్రటరీని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 26న విడుదల చేసిన జీవో 1342 ప్రకారం పలువురు ఐపీఎస్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించడాన్ని వ్యతిరేకిస్తూ న్యాయవాది వడ్ల శ్రీకాంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో చట్టవిరుద్ధమని, సర్వీసు నియమాలకు విరుద్ధంగా ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయమూర్తి సూరేపల్లి నంద ప్రభుత్వం నుంచి స్పష్టమైన వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశారు. సంబంధిత జీవో జారీకి ఉన్న న్యాయపరమైన ఆధారాలు, కేంద్ర సేవా నియమాలు పాటించారో లేదో వివరించాల్సి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు దృష్ట్యా రాష్ట్ర ఐఏఎస్%-%ఐపీఎస్ అధికారుల ప్రమోషన్ వ్యవహారాలపై మరోసారి చర్చ మొదలైంది. ప్రభుత్వ వివరణపై ఈ కేసు తదుపరి విచారణ జరగనుంది.

## పార్లమెంటులో డ్రామాలు వద్దు – శీతాకాల సమావేశాల ముందు విపక్షాలకు ప్రధాని మోదీ హెచ్చరిక



తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విపక్షాలపై తీవ్రస్థాయిలో స్పందించారు. సభలో నినాదాలు, అడ్డంకులు, డ్రామాలకు స్థానంలేదని, దేశ అభివృద్ధి కోసం విధాన చర్చలపైనే దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంటులో మీడియాతో మాట్లాడిన మోదీ, "డ్రామాలు చేయడానికి దేశంలో అనేక వేదికలు ఉన్నాయి. కానీ పార్లమెంట్ మాత్రం విధానాల రూపకల్పనకు పరిమితం కావాలి. ఇక్కడ జరగాల్సింది 'డెలివరీ' %-% ఫలితాలు" అని కఠినంగా వ్యాఖ్యానించారు. విపక్షాలపై మోదీ విమర్శలు తాజా ఎన్నికల్లో ఎదురైన ఓటమి నుంచి విపక్షాలు బయటపడలేకపోతున్నాయని, బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సమయంలో రాజకీయ అడ్డంకులు సృష్టించడం బాధాకరమని ప్రధాని ఎద్దేవా చేశారు. ఎన్నికలు ముగిసినా, విపక్షాల మాటల్లో ఇంకా ఓటమి బాధ స్పష్టంగా కనిపిస్తోంది అని ఆయన అన్నారు. యువ ఎంపీలకు అవకాశమివ్వాలని పిలుపు సభలో కొత్తగా ఎన్నికైన, యువ ఎంపీలు మాట్లాడే అవకాశం పొందడంలేదని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. తొలిసారి వచ్చిన ఎంపీలు తమ ప్రాంత సమస్యలు చెప్పడానికి కూడా అవకాశమివ్వడం లేదు. వారికి అవకాశమివ్వడం మనందరి బాధ్యత అని మోదీ వివరించారు. భారత ప్రజాస్వామ్య శక్తిని ప్రపంచం గమనిస్తోంది బీహార్ ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదు కావడం, ముఖ్యంగా మహిళల పాల్గొనడం ప్రజాస్వామ్యంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని ప్రధాని అన్నారు. ప్రపంచం భారత్ ప్రజాస్వామ్య బలం, ఆర్థిక ప్రగతిని నిశితంగా గమనిస్తోంది అని పేర్కొన్నారు. రాష్ట్రాల్లో విపక్ష పార్టీలపై వ్యాఖ్యలు కొన్ని రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలు ప్రజా వ్యతిరేకత కారణంగా తమ రాష్ట్రాల్లో పర్యటించలేని స్థితికి చేరుకున్నాయని మోదీ విమర్శించారు. రాజకీయాల్లో నెగిటివిటీతో కాకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్తగా రాజ్యసభ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సి.పి. రాధాకృష్ణన్ కు ఆయన అభినందనలు తెలిపారు.

## మరిపేడ లో నూతన వైన్స్ ప్రారంభం



మహబూబాబాద్ జిల్లా తెలుగు గళం. మరిపెడ మండలంలోని సోమవారం మద్యం షాపులు ప్రారంభించారు. మరిపెడ మండలంలో మొత్తం ఐదు షాపులు మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవరెడ్డి తో, కలిసి మద్యం షాపులు గంగాభవాని వైన్స్, సెవెన్ హిల్స్, కనకదుర్గ వైన్స్, జి ఎన్ ఆర్ ఈగల్ వైన్స్, శ్రీ దుర్గా వైన్స్ షాప్ దుకాణాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైన్స్ షాప్‌లు ప్రభుత్వానికి ముఖ్యమైన ఆదాయ వనరులు. పన్నుల రూపంలో ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఆదాయం సంపాదించడం వల్ల అభివృద్ధి పనులకు నిధులు సమకూరుతాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల దాకా వీటి ప్రసారం ఉండడం వలన ఉద్యోగ అవకాశాలు కూడా ఏర్పడతాయి, అయితే, మద్యం విక్రయం ఒకవైపు ఆర్థిక లాభాలు కలిగిస్తే, మరోవైపు సామాజిక సమస్యలను కూడా రేకెత్తిస్తుంది. మద్యం అలవాటు పెరిగితే కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత నియంత్రణ కోల్పోవడం వంటి ప్రతికూల ఫలితాలు ఎదురుకావచ్చు. కొన్ని ప్రాంతాల్లో వైన్స్ షాప్‌ల వల్ల శాంతిభద్రతలు భంగం కలిగిన ఉదాహరణలు కూడా కనిపిస్తాయి అన్నారు, అందువల్ల మద్యం వినియోగం పై ప్రజల్లో అవగాహన పెంచడం, నియంత్రణ చర్యలను కఠినతరం చేయడం అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సొసైటీ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, పానుగోతు రామ్ లాల్, శ్రీపాల్ రెడ్డి, గంధసిరి అంబరీష, నల్లు శ్రీకాంత్ రెడ్డి,పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, మెంచు అశోక్ గౌడ్,తాజుదీన్, కాలం శ్రీనివాసరెడ్డి, దుబ్బాక నరేష్ రెడ్డి, ఉరుగొండ వెంకన్న, మాసబత్తిని సతీష్, శ్రీరామ్ శ్రీనివాస్, గడ్డం వెంకన్న, రామ సాయం సత్యనారాయణ రెడ్డి, మచ్చ వెంకటరమనర్సయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కట్ర్యాలలో కాంగ్రెస్ లోకి భారీ చేరికలు



తెలుగు గళం న్యూస్ వర్ధన్నపేట/డిసెంబర్ 1 వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కాట్రయాల గ్రామంలో బి.ఆర్ఎస్ పార్టీ నుండి మాజీ వార్డ్ మెంబర్ సీనియర్ నాయకురాలు షేక్ చాంద్ బి తో పాటు సుమారు 50 మంది కాంగ్రెస్లో పార్టీలో చేరారు వెంకటయ్య మార్కెట్ చైర్మన్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చూసి పార్టీలోకి చేరికలు జరుగుతున్నట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు.

## గొల్లగూడెం కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా దుండేటి వీరారెడ్డి సతీమణి శాంతాకుమారి..



తల్లాడ గళం న్యూస్.1.12.2025 తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థిగా దుండేటి శాంతకుమారి పోటీ చేయనున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి సతీమణి శాంతకుమారి బరిలో ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన ఆయన గ్రామ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చేపట్టిందంటే ఆయన అనేకమంది ముఖ్య నాయకులతో మాట్లాడి గ్రామానికి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారు. రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగు లేటి శ్రీనివాసరెడ్డితో పాటు సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ తో ప్రత్యేక సంబంధాలు కలిగి ఉండి రాజకీయాల్లో తనదైన శైలిలో వీరారెడ్డి గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఆయన సతీమణి బరిలో ఉంటున్నారు. డిసెంబర్ మూడో తేదీన గ్రామస్తులందరితో కలిసి పెద్ద ఎత్తున నామినేషన్ వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి
- జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ కన్వీనర్ మామిడి సోమయ్య
- సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా



హైదరాబాద్,డిసెంబర్ 01 తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా...జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని,కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని,చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి,సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని,చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని,ఇది చాలా అన్యాయమని,ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు,అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్,కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య,సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్,మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని,చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని,అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో–కన్వీనర్లు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,బండి విజయ్ కుమార్,తన్నీరు శ్రీనివాన్, ఆర్. వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు,ఎం.యాదగిరి,కె.పాండురంగారావు,వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి,పద్మనాభరావు,ఉదయ్ భాస్కర్ రెడ్డి,గిరిబాబు,అక్బర్ పాషా,పంతాటి రవీందర్,పి.గోపాల్, ఎం.గోపాల్,జక్కుల విజయకుమార్, స్వామిదాస్,మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ,శ్రీనివాస్ గౌడ్,పర్వతాలు, నీల నరేష్ ,మల్లేష్, అశోక్,శంకర్,దప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

## రాష్ట్ర మహాసభలో తీర్మానం ప్రవేశపెట్టిన కల్లుగీత కార్మిక సంఘం



తెలుగు గళం న్యూస్ సూర్యాపేట సూర్యాపేటలో నవంబర్ 28,29,30 తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభలో కల్లుగీత కార్మికుల సమస్యలు మరోసారి బలంగా వినిపించాయి. 2023 శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కల్లుగీత కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిది గోపి ప్రత్యేకంగా ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు. బూడిది గోపి మాట్లాడుతూ..కల్లుగీత కార్మికుల సామాజిక భద్రత,జీవన ప్రమాణాల మెరుగుదల,విపత్తు నష్టాల పరిహారం,పాత పెన్షన్ వాగ్దానాలు,గీతల ఎక్కడానికి భద్రతా పరికరాలు,ప్రభుత్వ గుర్తింపు మరియు స్థిరమైన ఆదాయం కల్పన వంటి అంశాలన్నింటిని ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నుకున్న తర్వాత కార్మికుల కోసం చేపట్టాల్సిన సంక్షేమ చర్యలను వేగవంతం చేసేందుకు ఈ తీర్మానం ద్వారా రాష్ట్ర నేతలకు మహాసభ బలమైన సందేశం పంపినట్లు తెలిపారు.

## అయినవోలు మండలంలో జోరందుకున్న నామినేషన్లు




తెలుగు గళం న్యూస్ అయినావోలు /డిసెంబర్ 1 హనుమకొండ జిల్లా అయినవోలు మండలం లో సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా రెండవ విడత జరగబోయే ఎన్నికలకు సర్పంచ్ వార్డ్ మెంబర్లు భారీగా నామినేషన్లు దాఖలా చేశారు. నువ్వా నేనా అన్నట్టు రసవత్తర పోరు జరగబోతుంది అని ప్రజల యొక్క టాక్ అధికార కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేలా ప్రజల గుసగుసలు వినిపిస్తున్నాయి కొద్ది రోజులు ఆగితే ఎవరో ఒకరు విజయం సాధిస్తారు ఆశావాహులు ఇప్పటినుండి ఓటర్లను పలు హామీలు ఇచ్చి ఆకట్టుకుంటున్నారు. ఏది ఏమైనా 14వ తారీకు వరకు వేచి ఉండవలసింది అని అంటున్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో విడత నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి




రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికలు అన్ని విధాలా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు మరియు పోలీసు ఉన్నతాధికారులతో ఎన్నికల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మకరంద్ మంద్ ఐఏఎస్ కూడా పాల్గొన్నారు. రాణి కు ముదిని మాట్లాడుతూ,,, రెండో విడత నామినేషన్ల స్వీకరణ నుంచి పరిశీలన ప్రక్రియ వరకు ఎలాంటి లోపాలు లేకుండా, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎలాంటి తప్పిదాలకు తావు ఇవ్వకుండా అధికారిని నడుచుకోవాలని ఆమె ఆదేశించారుఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది కేటాయింపు, బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్, శాంతిభద్రతలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష చేపట్టారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో మొదటి విడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. నామినేషన్ల పరిశీలన కూడా విధివిధానాలకు అనుగుణంగా నిర్వహించామని తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా జిల్లా మరియు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ కొనసాగుతోందని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే పరిష్కరించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అలాగే రాండమైజేషన్ విధానం ద్వారా ఎన్నికల సిబ్బంది కేటాయింపు, అవసరమైన బ్యాలెట్ బాక్సుల పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసి నిష్పక్షపాత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు ప్రశాంత్ జీవన్ పాటిల్ ఐఏఎస్ మాట్లాడుతూ...పోలింగ్ శాంతియుత వాతావరణంలో కొనసాగేందుకు పోలీసు శాఖ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు పూర్తి సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, సిపిఓ సౌమ్య, జిల్లా ఆడిట్ అధికారి వెంకట్ రెడ్డి, డీఎం సివిల్ సప్లై హరీష్ సహా సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ లో చేరిన టేకుమట్ల నాయకులు



తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి టేకుమట్లటేకుమట్ల మండల రామకిష్టాపూర్ (టి) గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో వీరు కండువా కప్పుకుని బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు కట్ల సదయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బోండ్ల మహేష్,బోలెడ్ల రాజేందర్ రెడ్డి,అచ్చే రవి, ప్రధాన కార్యదర్శి అటుకాల సురేష్,ప్రచార కార్యదర్శి కనుమల్ల కరుణాకర్, కోశాధికారి మడిపోజు సదానందం తో పాటు సలుపాల కుమార్, రమేష్, పొలాల రాజిరెడ్డి, కొట్టే సురేందర్, అచ్చే రమేష్, సాద నరేష్, నరెడ్ల నితిన్, కొడగాని మల్లయ్య, సాద రాజేష్, బందేల రమేష్, అచ్చే సంతోష్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, ప్రజాభివృద్ధి కార్యక్రమాలకు, గ్రామాల పురోగతికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్తగా చేరిన నాయకులు పార్టీ బలోపేతానికి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్ల రవి, మాజీ ఎంపీపీలు రెడ్డి మల్లారెడ్డి, స్నేహలత నరేష్, మాజీ ఎంపీటీసీ ఆది రఘు,గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్,సీనియర్ నాయకులు నిరంజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గుణవంతులకు మద్దతు ఇవ్వాలని పసుల రాజు పిలుపు



తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ పెద్దంపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర%-%జాతీయ స్థాయి యువ క్రికెటర్ పసుల రాజు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు, ముఖ్యంగా యువతకు ముఖ్య సూచనలు చేశారు. క్రీడారంగంలో అంచెలంచెలుగా ఎదిగి రేగొండ మండల కీర్తిని రాష్ట్ర, దేశ స్థాయిలో నిలబెట్టిన ఆయన, గ్రామాభివృద్ధి కోసం సమాజం జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో ధనం ఉన్నవారిని కాకుండా గుణవంతులను, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించగల నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. ప్రజల ఓటు అభివృద్ధిని నిర్ణయిస్తుందని, గ్రామాల పురోగతి కోసం నిజాయితీగా పనిచేసే వ్యక్తులకు మద్దతు ఇవ్వాలని ఆయన అన్నారు. యువత రాజకీయాల్లో ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ పాల్గొనాలని పసుల రాజు పిలుపునిచ్చారు. ప్రశ్నించే యువత ఉంటే అవినీతి, దోపిడీ చేసే నాయకులు భయపడతారని, ప్రజా ధన దుర్వినియోగం జరగకుండా ఆపగలమని చెప్పారు. స్వచ్ఛమైన పాలన, పారదర్శక వ్యవస్థతోనే గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, యువత శక్తి, సమాజ బాధ్యతపై ఆయన చేసిన వ్యాఖ్యలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.

## నేటి నుంచి కొత్త మద్యం దుకాణాల విక్రయాలు ప్రారంభం



తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల పనితీరు నేటి నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. కొత్త పాలసీ ప్రకారం షాపుల కేటాయింపులో ప్రభుత్వానికి భారీగా ఆదాయం లభించింది. ఒక్కో దరఖాస్తు ధరను రూ.3 లక్షలకు పెంచడంతో రాష్ట్ర ఖజానాకు వందల కోట్ల రూపాయలు చేరినట్లు అంచనా. ఇప్పటి నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త మద్యం షాపులు రాబోయే రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్నాయి. 2025%-%27 కాలానికి వర్తించే ఈ వ్యవధిని ప్రభుత్వం వ్యూహాత్మకంగా నిర్ణయించిందని అధికారులు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు, మేడారం మహాజాతర వంటి కీలక ఈవెంట్లను దృష్టిలో ఉంచుకుని లైసెన్స్ వ్యవధిని ఈసారి ప్రత్యేకంగా సర్దుబాటు చేసినట్లు సమాచారం. కొత్త దుకాణాల స్థానాలు, అనుమతుల ప్రక్రియ, భద్రతా చర్యలపై ఎక్సైజ్ శాఖ ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల నేడు ఉదయం నుంచే కొత్తగా కేటాయించిన షాపులు తెరుచుకోనున్నాయి. ప్రజలు చట్టబద్ధంగా మాత్రమే మద్యం కొనుగోలు చేయాలని, చట్ట విరుద్ధ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. కొత్త పాలసీ ప్రభావం, ఆదాయం, మార్కెట్ పరిస్థితులపై ఎక్సైజ్ శాఖ సమీక్ష కొనసాగుతోంది. కొత్త షాపుల ప్రారంభంతో రాష్ట్రానికి గణనీయమైన ఆదాయం రానుందని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి.

# జర్నలిస్టుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- అడ్వర్టయిజ్మెంట్ల బకాయిలను చెల్లించాలి
- జాప్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య
- సమాచార భవన్ ఎదుట జర్నలిస్టుల భారీ ధర్నా



హైదరాబాద్ : తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టులు సోమవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార శాఖ కమీషనరేట్ (సమాచారభవన్) ఎదుట ధర్నా నిర్వహించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలకు చెంది అనేక మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జర్నలిస్టులు ముక్తకంఠంతో నిరసించారు. సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య ధర్నానుద్దేశించి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా... జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. జర్నలిస్టులకు ఇస్తామన్న ఇళ్లస్థలాల ఊసే లేదని, కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని అన్నారు. ఆరోగ్య భీమా పథకాన్ని అటకెక్కించారని, చిన్న మధ్య తరహా పత్రికలను సంక్షోభంలో పడేసారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు గత ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందంటే...అంతకంటే ఎక్కువగా ఈ ప్రభుత్వం అన్యాయం చేస్తోందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను త్వరగా పరిష్కరిస్తామంటూ ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రి పలు మార్లు హామీలిచ్చారే తప్ప ఆచరణలో పెట్టలేదని, చివరికి జర్నలిస్టుల ప్రతినిధిగా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ కూడా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేశారని విమర్శించారు. సుప్రీకోర్టు తీర్పును సాకుగా చూపుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదని, ఇది చాలా అన్యాయమని, ప్రత్యామ్నాయ జీవో ద్వారా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలలో ప్రధానమైన ఇండ్ల స్థలాలు, అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులతో పాటు జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఉచిత విద్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని, చనిపోయిన జర్నలిస్టు కుటుంబానికి ప్రభుత్వం ఇస్తున్న లక్ష రూపాయల సహాయాన్ని రూ.10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.

చిన్న పత్రికలను ఎంపానెల్ లో చేర్చాలని, అడ్వర్టయిజ్మెంట్ పెంటింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య కోరారు. ఈ ధర్నాలో ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, ఆర్.వెంకటేశ్వర్లు, కుడుతాడి బాపురావు, ఎం.యాదగిరి, కె.పాండురంగారావు, వివిధ జిల్లాల నాయకులు కంతేటి రమాదేవి, పద్మనాభరావు, ఉదయ్ భాస్కర్ రెడ్డి, గిరిబాబు, అక్బర్ పాషా, పంతాటి రవీందర్, పి.గోపాల్, ఎం.గోపాల్, జక్కుల విజయకుమార్, స్వామిదాస్, మిట్టపల్లి మధు, సత్యగౌడ్, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, పర్వతాలు, నీల నరేష్ , మల్లేష్, అశోక్,శంకర్, దప్పు రామస్వామి, శాంతి, సౌభాగ్యవతి, సుష్మ, మంజులారెడ్డి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ డీ ఎస్ జగన్ కు అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు.

# ట్రస్ట్ చే అనాధలకు, అభాగ్యులకు బ్లాంకెట్ల పంపిణీ



**వరంగల్ :** వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ ఏ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈరోజు ఆదివారం రాత్రి 10.30 నుండి 2.00 గంటల మధ్యన బట్టల బజార్ నుండి మొదలు వరంగల్ చౌరస్తా మీదుగా దుకాణాల సముదాయములోని అరుగులపై, స్టేషన్ రోడ్డు, బస్టాండ్ మరియు రైల్వే స్టేషన్ ఆవరణలో అభాగ్యులుగా, అనాధలుగా చలిలో వణుకుతూ పడుకున్నటువంటి వారికి మానవతా దృక్పథంతో చలి నుంచి రక్షించాలని ఉద్దేశంతో మా వంతు సహాయంగా 20 మందికి బ్లాంకెట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ .ఏ. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత 15 సంవత్సరము నుండి ప్రతి చలికాలంలో ఇటువంటి కార్యక్రమం, ఇంకా ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమం చేస్తున్నామన్నారు. మాకు ఉన్న వసతులను బట్టి కొందరికైనా అందించాలని సదుద్దేశంతో వీరికి పంపిణీ చేయడమైనది. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఇతర స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వం వారు కూడా చేయాలని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రభుత్వం వారు కూడా వీరిని గుర్తించి అనాధాశ్రమం లను, డే కేర్ సెంటర్ లను ఏర్పాటు చేసి వీరికి పునరావాసం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగినది. మన కేంద్ర ప్రభుత్వం కూడా దీనిని పునరాలోచించి అనాధ, అభాగ్యులకు , వివిధ కుటుంబాల నుంచి గెంటి వేయబడుతున్న వృద్ధులను తగిన వసతులు కల్పిస్తూ పునరావాస కేంద్రాలను నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. పట్టణాలకే కాకుండా మారుమూల గ్రామీణ పల్లెలలో కూడా విస్తరించేటట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలు గుర్తించి కలెక్టర్లు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉన్నత అధికారులు, శ్రేయోభిలాషులు మరి ఇతర స్వచ్ఛంద సంస్థలు సహకరిస్తూ ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఇటువంటి కార్యక్రమాలను పత్రికల ద్వారా మరియు మీడియా ద్వారా తెలియజేస్తూ మమ్ములను ప్రోత్సహిస్తున్నటువంటి జర్నలిస్టులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు నమస్కారం తెలియజేస్తున్నాం. అలాగే మా సభ్యులందరూ ఒక సమిష్టి కుటుంబంగా వ్యవహరిస్తూ కార్యక్రమాలకు సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమం సందర్భంగా స్థానిక ఇంతేజార్గంజ్ పోలీసు సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రష్టి డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు ఆడెపు రవివర్మ, నల్ల సత్యనారాయణ, రామ శ్రీనివాసులు, డోలు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- ధర్మసాగర్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ :** ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం కావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటివరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని, ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని, గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు ఉండకూడదు

**- వరంగల్ జిల్లా కలెక్టర్ టడాక్టర్ సత్య శారద**



దుగ్గొండి / నల్లబెల్లి / గీసుగొండ (వరంగల్ జిల్లా) : నామినేషన్ల స్వీకరణ ప్రక్రియనుపకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని దుగ్గొండి మండలంలోని శివాజీనగర్ లతో పాటు నల్లబెల్లి మండల కేంద్రంలో, రేలకుంట, గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల, మచ్చాపూర్ లలో గ్రామ పంచాయతీలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.

# మోడల్ స్కూల్ విద్యార్థి పి. అనిల్ రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో ప్రతిభ



**శంకరపట్నం :** గత నెల 28న ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో నిర్వహించిన సీనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తెలంగాణ మోడల్ స్కూల్‌కు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థి పి. అనిల్ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాడు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 27 జట్ల మధ్య జరిగిన ఈ పోటీల్లో కరీంనగర్ జిల్లా జట్టు ఐదవ స్థానాన్ని సాధించడం గర్వించదగిన విషయం. పోటీల్లో తన అత్యుత్తమ ప్రదర్శనతో ఆకట్టుకున్న పి. అనిల్ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం ద్వారా తన ప్రతిభను మరోసారి రుజువు చేసుకున్నాడు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగమణి గారు, మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు వాసుదేవ్ , అనిల్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. శంకరపట్నం మోడల్ స్కూల్ నుండి రాష్ట్రస్థాయికి ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచిన అనిల్‌పై పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ మహేందర్, వనజ, సంధ్యా, ఫర్హీన, శంకర్ , సంపత్, మధుకర్ తో పాటు విద్యార్థులు అభిమానం వ్యక్తం చేశారు. ఇటువంటి విజయాలు పాఠశాల క్రీడా రంగానికి గొప్ప ప్రేరణ అని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.

# వడ్డేపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉంచుతా..

**- ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి..**
**- పదేళ్ల పాలకుల ఇంటి చుట్టూ ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి పనులు..**
**- రూ. 1.65 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాయిని..**



**హనుమకొండ సిటీ :** ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.సోమవారం రోజున 60 వ డివిజన్ వడ్డేపల్లిలోనో ముదిరాజ్ కాలనీ,ముస్లిం కాలనీలో మరియు %హాదీన% బ్యాంక్ కాలనీలో సుమారు 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు,సీసీ డ్రైన్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు పూర్తి అయినా సీసీ రోడ్లను ప్రారంభించారు. ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాయిని గారు,స్థానిక ప్రజలను,కాలనీ పెద్దలను మమేకం చేస్తూ పర్యటన చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు.ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ముఖ్యమైన ఎజెండాగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు.ఇప్పటికే 70-80 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.పదేళ్లు అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం,నాయకులు సమ్మయ్య, సుధాకర్, రవీందర్, మేరీ,విజయ్, నవీన్ మరియు అధికారులు, కాలని పెద్దలు పాల్గొన్నారు.

# సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి గా ఇసంపెల్లి సురేఖ




ధర్మసాగర్ : సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన స్వతంత్ర అభ్యర్థి ధర్మసాగర్ గ్రామ మోడల్ కాలనీకి చెందిన ఇసంపల్లి సురేఖరమేష్ సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని గ్రామ ప్రజలకు మేధావులకు, అభ్యుదయ వాదులకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, మాజీ ప్రజా ప్రతినిధులకు, సంఘసంస్కర్తలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్లు ఆధారంగా గ్రామానికి సేవ చేయడానికి ఇచ్చిన ఈ అవకాశా న్ని బట్టి మొదటగా వారు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నెలకొని ఉన్న పారిశుధ్య, నీటి సరఫరా సమస్యలను, కాలనీలల్లోని సీసీ రోడ్ల పునరుద్ధరణకు,డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచ డానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందించే ఆర్థిక సదుపాయాలను అందిపుచ్చుకొని నా సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాననే ప్రతిపాదన మేరకు ఆ ప్రాంతం లో హైదరాబాదు ను తలపించే జలవిహార్ ను నిర్మించి,వందల మందికి ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. మోడల్ కాలనీవాసు లకు కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారం దిశగా నాకు మద్దతుగా నిలిచి ముందుకు నిలబడి నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూల శ్రావణ్ కుమార్, గొంతం విజయ, జనగాని సరోజన, నాయని విజయ, లక్ష్మి, బొడ్డు ప్రమీల, ప్రవళిక, నక్క యమున, మంజుల, లత, సుమలత, మూల సావిత్రి, ఉమా, మహమ్మద్ సిరాజ్, కల రాజేశ్వరి, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# "వైభవంగా గీతాజయంతి – శౌర్య దినోత్సవ వేడుకలు"

- భగవద్గీతని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి
- ప్రత్యేక సంస్కృత విభాగాన్ని విద్యాశాఖలో ఏర్పాటు చేయాలి
- విశ్వహిందూ పరిషత్
- యువత హిందూ ధర్మపరిరక్షకులుగా నిలవాలి
- మోహనకృష్ణ భార్గవ



**జనగామ :** సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్, శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయంలో భగవత్ 'గీతా జయంతి – శౌర్య దినోత్సవ' వేడుకలను వైభవంగా నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు, యువకులు పాల్గొని శ్రీ కృష్ణుడి విగ్రహానికి ఆరాధనలు జరిపారు. దేవాలయ అర్చకులు పిట్టల రాములు స్వామి మహానీరాజనం, మహా మంత్రపుష్పం, పుష్పార్చనలు జరిపారు. అనంతరం భక్తులందరూ కలిసి భగవద్గీత పఠనం చేసారు. ఈ కార్యక్రమంలో అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, విశ్వహిందూ పరిషత్ నిర్వాహకులు డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని ప్రసంగించి భగవద్గీత ప్రాముఖ్యతను తెలిపారు. యువత హిందూ ధర్మ పరిరక్షకులుగా నిలవాలని సంకల్పం, ప్రతిజ్ఞ చేయించారు. వారు మాట్లాడుతూ భగవద్గీత సకల వేద సారమని దుష్ట శిక్షణ, శిష్ట రక్షణార్థం సాక్షాత్ నారాయణుడు శ్రీకృష్ణ పరమాత్మగా అవతరించి మానవాళికి ధర్మాన్ని, గీతను బోధించి గీతాచార్యుడుగా నిలిచాడని అన్నారు. జీవి పుట్టుక నుండి మరణం వరకు ప్రతీ సందేహానికి సమాధానం గీత అందించే అనంత జ్ఞాన భాండాగారమని అన్నారు. భగవద్గీత ప్రతీ గృహంలో తప్పక ఉండాలని, అలంకార ప్రాయం కాకుండా చదివి జీవితాన్ని సన్మార్గంలో నడవాలి అన్నారు. పాఠ్యపుస్తకాల్లో భగవద్గీతను చేర్చాలని, విద్యాలయాల్లో ప్రత్యేక సంస్కృత విభాగాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. నిరంతరం హిందూ ధర్మం మీద, దేవాలయాల మీద దాడులు జరుగుతున్నాయని, కురుక్షేత్ర యుద్ధంలో ధర్మం ఏ విధంగా అయితే విజయం సాధించిందో, అదే విధంగా నేడు హిందువులు సంఘటితమై ధర్మ పోరాటాన్ని జరపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ చిలువేరు హర్షవర్ధన్, కుందారపు భైరునాథ్, శివరామ్, సనత్ మరియు ఆలయకమిటీ సభ్యులు మాడిశెట్టి రవి, వెంకన్న, కందుకూరి కైలాసం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరిక



దామెర: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పరకాల ఎమ్మెల్యే మ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం,మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ బొల్లు రాజు గులాబీ గూటిని వీడి హస్తం తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా బొల్లు రాజుకు పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుడిపాటి శ్రీధర్ రెడ్డి, నాయకులు సిలివేరు నర్సయ్య, మాజీ సర్పంచ్ జన్ను రాంచందర్, మండల యూత్ అధ్యక్షులు నల్ల సుధాకర్ , గ్రామ పార్టీ అధ్యక్షులు పోలేపాక బిక్షపతి, పోలేపాక ప్రశాంత్, గూడూరు సతీష్, పోలేపాక కార్తీక్, నంద్యాల శ్రావణ్, సంకెళ్ల చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, నిన్న ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మరో కేసులో షేక్ హసీనాకు జైలు శిక్ష



బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనాకు మరో అవినీతి కేసులో ఎదురుదెబ్బ తగిలింది. పూర్బాచల్ న్యూ టౌన్ ప్రాజెక్టులో భూముల కేటాయింపులో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఢాకాలోని ప్రత్యేక కోర్టు ఆమెకు ఐదేళ్ల జైలు శిక్ష విధించింది. సోమవారం ఈ సంచలన తీర్పును వెలువరించింది. ఇదే కేసులో హసీనా సోదరి షేక్ రెహానాకు ఏడేళ్లు, ఆమె మేనకోడలు, బ్రిటిష్ ఎంపీ తులిప్ సిద్దిఖీకి రెండేళ్ల జైలు శిక్షను కోర్టు ఖరారు చేసింది. ఢాకా స్పెషల్ జడ్జి కోర్టు-4 న్యాయమూర్తి ఎండీ రబియుల్ ఆలం ఈ తీర్పును ప్రకటించారు. నిందితులు ముగ్గురూ కోర్టుకు హాజరు కాలేదు. కేసులో మరో 14 మంది నిందితులకు కూడా తలా ఐదేళ్ల జైలు శిక్ష పడింది. దోషులైన 17 మందికి లక్ష బంగ్లాదేశ్ టాకాల చొప్పున జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించారు. బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ (ఏసీసీ) ఈ భూ కేటాయింపుల వ్యవహారంపై మొత్తం ఆరు కేసులు దాఖలు చేసింది. కాగా, ఇదే తరహా అవినీతి ఆరోపణలపై గత నవంబర్ 27న కూడా మరో కోర్టు హసీనాకు 21 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అటు, అల్లర్ల సందర్భంగా మానవత్వానికి వ్యతిరేకంగా ఆదేశాలు ఇచ్చి వందలాది మరణాలకు కారణమయ్యారన్న కేసులో ఆమెకు మరణశిక్ష విధించడం తెలిసిందే.

## మరింత విషమంగా ఖలీదా జియా ఆరోగ్యం



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖాలిదా జియా ఆరోగ్య పరిస్థితి మరింత విష మంగా మారుతోంది. దీనిపై ఆ దేశ అధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ విచారం వ్యక్తంచేశారు. ఎనభై ఏండ్ల ఖాలిదా జియా త్వరగా కోలుకోడానికి దేశ ప్రజలందరూ ప్రార్థనలు జరపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 23న ఆరోగ్యం విషమించడంతో ఖాలిదాను ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్చారు. ఛాతీలో ఇన్ఫెక్షన్ కారణంగా ఆమె గుండె, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం పడినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. దేశ ప్రజాస్వామ్యం పరివర్తన చెందుతున్న ఈ కీలక దశలో మాజీ ప్రధాని ఖాలిదా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని అధ్యక్షుడు షహబుద్దీన్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వానికి సలహాదారు అయిన మొహమ్మద్ యూనస్ తన నేతృత్వంలోని సలహా కమిటీని అత్యవసరంగా సమావేశపరిచి ఖాలిదా జియా కోలుకోవాలని కోరుతూ ప్రార్థనలు నిర్వహించారు. మరోవైపు లండన్‌లో తలదాచుకుంటున్న ఆమె కుమారుడు రెహమాన్.. బంగ్లాదేశ్‌కు తిరిగి రావడం తన చేతుల్లో లేని విషయమని ప్రకటించారు. ఆయన 2008 నుంచి లండన్‌లో ఉంటున్నారు.

## ఫిలిప్పీన్స్‌లో అవినీతికి వ్యతిరేకంగా నిరసనలు




అవినీతికి వ్యతిరేకం గా నిరసనలతో ఫిలి ప్పీన్స్ దద్దరిలింది. వామపక్షాల నాయకత్వంలో వేలాది మం ది భారీ ప్రదర్శన నిర్వహించారు. ఆదివారంనాడు దేశ రాజధాని మనీలాలో జరిగిన ఈ ర్యాలీలో ప్రభుత్వ పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతి కుంభకోణంలో ప్రమేయం ఉన్న శాసన సభ్యులు, ఉన్నతాధికారులపై త్వరగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. ద్వీప సమూహాల దేశమైన ఫిలిప్పీన్స్‌లో వరదలు, తుపాన్‌లు వంటి ప్రకృతి వైపరీత్యాలు సర్వసాధారణమైతే వీటివల్ల జరిగే నష్టం కన్నా దానికి మించి వాటి పేరుతో జరిగే అవినీతి ప్రజలకు మరింత నష్టం చేస్తుంది. ఇలా అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. వరదలు, తీవ్రమైన తుపాన్‌ల సహాయక చర్యల పేరుతో నాసిరకం, లోపభూయిష్టమైన నియంత్రణ చర్యలు చేపట్టి కోట్ల రూపాయలను శాసన సభ్యులు, అధికారులు దండుకుంటున్నారని, అనేక ప్రాజెక్టులను ప్రకటించి వాటిలో భారీ అవినీతికి పాల్పడుతున్నారని ఆందోళనకారులు విమర్శించారు. దీనికి బాధ్యత వహిస్తూ అధ్యక్షులు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. మనీలా మహానగరంలో ర్యాలీని అడ్డుకోవడానికి దాదాపు 17 వేల మంది పోలీసులను ప్రభుత్వం మోహరించింది. అడుగడుగునా అనేక ఆటంకాలు సృష్టిం చినా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ప్రజాస్వామ్య దేశమైన ఫిలిప్పీన్స్‌లో ఈ మధ్య కాలంలో దోపిడీ ఆరోపణలపై ఇద్దరు అధ్యక్షులు పూర్తిగా పదవీచ్యుతులయ్యారు. అయితే దేశంలో జరుగుతున్న ఉద్యమాలపై సైన్యం స్పందించింది. ''ఫిలిప్పీన్స్ సాయుధ దళాలు స్థిరత్వానికి స్తంభంగా, ప్రజాస్వామ్యానికి దృఢమైన సంరక్షకుడిగా ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం'' అని సైన్యం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఉన్న రోమన్ కాథలిక్ చర్చిలు ఆదివారం జరిగిన అవినీతి వ్యతిరేక నిరసనకు మద్దతు తెలిపాయి. చర్చి మతాధికారులు కూడా నిరసనలో పాల్గొన్నారనీ, చర్చిలకు సంబంధించిన వారు తెల్లటి దుస్తులు ధరించి దాదాపు 5 వేలమంది ప్రదర్శనలో భాగమయ్యారని పోలీసులు తెలిపారు.

## ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉచితంగా సేవలు అందిస్తామని మస్క్ వెల్లడి



స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తమ స్టార్‌లింక్ ఇంటర్నెట్ సేవలను భారత్‌లో ప్రారంభించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో, నమ్మకమైన ఇంటర్నెట్ సేవలను, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు నెట్ కనెక్టివిటీ అందించడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ ఇన్వెస్టర్ నిఖిల్ కామత్‌తో 'పీపుల్ ఆఫ్ డబ్ల్యూటీఎఫ్' పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్టార్‌లింక్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 150 దేశాల్లో తన సేవలను అందిస్తోంది.భూమికి దగ్గరగా, సుమారు 550 కిలోమీటర్ల ఎత్తులో తిరిగే వేలాది ఉపగ్రహాల ద్వారా హై-స్పీడ్ ఇంటర్నెట్ అందిస్తామని మస్క్ వివరించారు. ఈ ఉపగ్రహాల మధ్య లేజర్ లింకులు ఉంటాయని, దీనివల్ల భూమిపై ఫైబర్ కేబుల్స్ దెబ్బతిన్నా ఇంటర్నెట్ సేవలకు అంతరాయం కలగదని చెప్పారు. సాధారణంగా 36,000 కిలోమీటర్ల ఎత్తులో ఉండే జియోస్టేషనరీ శాటిలైట్లతో పోలిస్తే, స్టార్‌లింక్ ఉపగ్రహాలు వేగవంతమైన కనెక్టివిటీని అందిస్తాయని ఆయన తెలిపారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్టార్‌లింక్ చాలా ఉపయోగకరంగా ఉంటుందని మస్క్ అన్నారు. వరదలు, భూకంపాలు వంటి సమయాల్లో భూమిపై ఉన్న నెట్‌వర్క్ వ్యవస్థలు దెబ్బతిన్నా, స్టార్‌లింక్ శాటిలైట్లు పనిచేస్తూనే ఉంటాయని తెలిపారు. అంతేకాదు, విపత్తుల సమయంలో ఉచితంగా ఇంటర్నెట్ అందిస్తామని ఆయన వెల్లడించారు. ఇటీవల రెడ్ సీ కేబుల్స్ తెగిపోయినప్పుడు కూడా స్టార్‌లింక్ సేవలు నిరంతరాయంగా కొనసాగాయని గుర్తుచేశారు.స్టార్‌లింక్ ఇప్పటికే ఉన్న టెలికాం కంపెనీలకు పోటీ కాదని మస్క్ స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఫైబర్ కేబుల్స్ వేయడం, సెల్ టవర్లు నిర్మించడం ఖర్చుతో కూడుకున్నదని, అలాంటి చోట్ల తమ సేవలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అయితే, జనసాంద్రత ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో స్టార్‌లింక్ సమర్థంగా పనిచేయలేదని, అక్కడి స్థానిక నెట్‌వర్క్‌లతో పోటీ పడటం భౌతికంగా సాధ్యం కాదని వివరించారు.

## పాకిస్థాన్‌కు షాకిచ్చిన ఫిన్లాండ్

యూరోపియన్ దేశం ఫిన్లాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్, అఫ్గానిస్తాన్, మయన్మార్‌లోని తమ రాయబార కార్యాలయాలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. వ్యూహాత్మక కారణాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫిన్లాండ్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇస్లామాబాద్, కాబూల్, యాంగోన్‌లలోని తమ రాయబార కార్యాలయాలను మూసివేయాలని నిర్ణయించినట్లు ఫిన్లాండ్ విదేశాంగ మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. ఆయా దేశాలలో రాజకీయ పరిస్థితుల్లో మార్పులు, తమతో ఆయా దేశాల పరిమిత వాణిజ్య, ఆర్థిక సంబంధాలు, వ్యూహాత్మక కారణాల వలన రాయబార కార్యాలయాలు మూసివేయనున్నట్లు ఫిన్లాండ్ ప్రకటించింది. అలాగే మూడు దేశాల్లోని రాయబార కార్యాలయాలను మూసివేయడానికి సన్నాహాలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపింది. 2026లోగా మూసివేస్తామని వెల్లడించింది. మరోవైపు ఫిన్లాండ్ విదేశాంగ విధానం, భద్రతా విధానాలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. అలాగే తమకు వ్యూహాత్మకంగా ముఖ్యమైన దేశాలపై దృష్టి పెడతామని ఫిన్లాండ్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎలినా వాల్టోనెన్ తెలిపారు. మరోవైపు 2012లోనూ ఫిన్లాండ్ ఇలాగే పాకిస్తాన్‌లో తన కార్యకలాపాలను నిలిపివేసింది. బడ్జెట్ పరిమితుల కారణంగా మూసివేసినప్పటికీ 2022లో మిషన్ తిరిగి ప్రారంభించారు. మరోవైపు 2023లో స్వీడన్ కూడా భద్రతా పరిస్థితిని కారణంగా చూపుతూ పాకిస్థాన్‌లోని తన రాయబార కార్యాలయాన్ని నిరవధికంగా మూసివేసింది. మరోవైపు ఫిన్లాండ్ అధ్యక్షుడు అలగ్జాండర్ స్టబ్ ఇటీవల భారతదేశంపై ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. ఓ పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీ సూపర్ పవర్‌గా ఎదుగుతోందని ఫిన్లాండ్ అధ్యక్షుడు ప్రశంసించారు. భారత్‌తో కలిసి పనిచేస్తామన్నారు. అలాగే భారతదేశాన్ని.. చైనా, రష్యాలతో కలిపి చూడకూడదని అభిప్రాయపడ్డారు.


యూరోపియన్ యూనియన్‌కు భారత్ అత్యంత సన్నిహిత దేశమని..అమెరికాతోనూ మంచి సంబంధాలున్నాయన్నారు. భారత్ ఎదుదుతున్న మహాశక్తి అని అభివర్ణించిన ఫిన్లాండ్ అధ్యక్షుడు.. భారత్‌కు జనాభా, ఆర్థిక వ్యవస్థ రెండూ కలిసొస్తున్నాయన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు స్టబ్ భారతదేశాన్ని ప్రశంసించడం.. పాకిస్థాన్‌లో రాయబార కార్యాలయాలను మూసివేయడం.. అదే సమయంలో వ్యూహాత్మకమైన దేశాలపై దృష్టిపెడతామని చెప్పడం తాజాగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## సోనియా, రాహుల్ గాంధీలపై ఎఫ్ఐఆర్ నమోదు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వీరితో పాటు మరి కొందరుకాంగ్రెస్ నేతలపై కూడా ఎఫ్ఐఆర్ నమోదైంది.నేషనల్ హెరాల్డ్ కేసులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. నిందితుల్లో సోనియా, రాహుల్ గాంధీతో పాటు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడా ఉన్నారు. అంతేకాకుండా యంగ్ ఇండియా సంస్థ, డోటెక్స్ మెర్చండైజ్ లిమిటెడ్, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) తదితర సంస్థలతో పాటు డోటెక్స్ ప్రమోటర్ సునిల్ భండారిపై కూడా ఎఫ్ఐఆర్‌లో అభియోగాలు మోపారు. నిందితులపై నేరపూరిత కుట్ర, మోసం, ఆస్తుల దుర్వినియోగం మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి. కాగా, ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి.. ఈడీ పీఎంఎల్ఏ చట్టంలోని సెక్షన్ 66(2) ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించినట్లు అధికారులు తెలిపారు. నిందితులందరూ కుట్రపూరితంగా కేవలం రూ. 50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ. 2వేల కోట్ల విలువైన ఆసులపై అధికారాన్ని పొందారని ఈడీ ఆరోపించింది. అయితే నిందితుల్లో మోతీలాల్ వోరా 2020లో మృతిచెందారు, ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మరణించిన విషయం తెలిసిందే. కాగా, అసోసియేటెడ్ జర్నలిస్టస్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన నేషనల్ హెరాల్డ్ పత్రికను.. కాంగ్రెస్ పార్టీ రూ. 90 కోట్ల లోన్ అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకుంది. అయితే రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా.. కేవలం రూ. 50 లక్షలు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు ఛార్జిషీట్‌లో ఈడీ ఆరోపించింది. అంతేకాకుండా వివిధ మార్గాల ద్వారా అక్రమార్జనకు పాల్పడ్డారని పేర్కొంది. ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ చార్జిషీటు దాఖలు చేసింది. దీన్ని పరిగణనలోకి తీసుకునే విషయంపై నిర్ణయాన్ని ఢిల్లీ కోర్టు.. డిసెంబర్ 16కు వాయిదా వేసింది. ఏజేఎల్‌కు చెందిన సుమారు రూ. 2 వేల కోట్లు విలువైన ఆస్తుల్ని.. నిందితులు తమ హస్తగతం చేసుకున్నారని ఈడీ ఆరోపిస్తుండగా.. తమపై రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ కేసు నమోదు చేశారని నిందితులు వాదిస్తున్నారు. ఏజేఎల్‌ను యంగ్ ఇండియన్ సంస్థ విలీనం చేసుకోవడం.. నేషనల్ హెరాల్డ్ సంస్థను పునరుద్ధరించేందుకేనని చెబుతున్నారు. అంతేకాకుండా, ఈడీ.. బీజేపీ కూటమి పార్టనర్ అని ఆరోపణలు గుప్పిస్తున్నారు. కాగా, నేషనల్ హెరాల్డ్ వ్యవహారాల్లో అవకతవకలు జరిగాయని బీజేపీ నేత సుబ్రమణ్య స్వామి 2014 జూన్‌లో ప్రైవేటు కంప్లైంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే.

## ఈడీ నోటీసులు రాజకీయ ప్రేరేపితం: ఆర్థిక మంత్రి థామస్ ఐజాక్



కేరళ: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కి ఈడీ నోటీసులు జారీ చేయడంపై రాష్ట్ర మాజీ ఆర్థిక మంత్రి థామస్ ఐజాక్ మండిపడ్డారు. ఈడీ నోటీసులు రాజకీయ ప్రేరేపితమని, తప్పుడు కేసులతో మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళలో ఎన్నికలకు ముందు ఈడీ క్రమం తప్పకుండా మసాలా బాండ్ అంశాన్ని తెరపైకి తెస్తోందని దుయ్యబట్టారు.2020 స్థానిక సంస్థల ఎన్నికల నుండి ఈ అంశాన్ని ప్రారంభించిందని అన్నారు. మసాలా బాండ్లకు అనుమతులు ఇచ్చే బాధ్యత ఆర్‌బిఐదేనని, ఆర్‌బిఐ ఆమోదంతోనే అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. ఈడీ ప్రస్తుతం తన నివేదికను న్యూఢిల్లీలోని ఈడీ స్పెషల్ డైరెక్టర్ (అడ్జుడికేషన్) ఎదుట దాఖలు చేసిందని, ముఖ్యమంత్రి, తాను, అబ్రహంలు వివరణనివ్వాల్సి వుందని అన్నారు.నిధులను వినియోగించి భూమిని ఎప్పుడు కొనుగోలు చేయలేదని, సేకరించామని అన్నారు. భూమిని సేకరించేటపుడు , కొనుగోలు చేయలేరనే షరతును కూడా ఆర్‌బిఐ తొలగించిందని అన్నారు. న్యాయవాదులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కేరళ సిఎం పినరయి విజయన్, మాజీ ఆర్థికమంత్రి థామస్ ఐజాక్‌లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ బోర్డ్ (కెఐఐఎఫ్‌బి) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.ఎం. అబ్రహం కూడా నోటీసులు అందుకున్నారు. కెఐఐఎఫ్‌బి 2019 మార్చిలో మసాలా బాండ్ ద్వారా సుమారు రూ.2,150 కోట్లు సేకరించింది. అదే ఏడాది ఏప్రిల్1న లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని అంతర్జాతీయ సెక్యూరిటీస్ మార్కెట్‌లో వాటిని జాబితా చేసింది. బాండ్ల నుండి సేకరించిన నిధులను భూమి కొనుగోళ్లకు వినియోగించారని, విదేశీ మారకపు నిర్వహణ చట్టం (ఫెమా) ఉల్లంఘించారని పేర్కొంటూ ఈడి ఈ నోటీసులు జారీ చేసింది.

## ధన్‌కర్‌కు సరైన రీతిలో ఫేర్‌వెల్ దక్కలేదు



న్యూఢిల్లీ: అనారోగ్య కారణాల వల్ల రాజ్యసభ మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ తన పదవికి అకస్మాత్తుగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ అంశాన్ని ఇవాళ రాజ్యసభ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే లేవనెత్తారు. ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ ఇవాళ రాజ్యసభ చైర్మెన్‌గా తొలిసారి బాధ్యతలు నిర్వర్తించారు. చైర్మన్ చైర్ లో ఆయన కూర్చున్న సమయంలో ఖర్గే మాట్లాడారు. రాధాకృష్ణన్‌కు స్వాగతం పలికిన ఆయన తన ప్రసంగంలో మాజీ చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ అంశాన్ని ప్రస్తావించారు. జగదీప్ ధన్‌కర్‌కు సరైన రీతిలో ఫేర్‌వెల్ దక్కలేదని, దీని పట్ల బాధగా ఉందని ఖర్గే అన్నారు. ధన్‌కర్ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఖర్గే ఆరోపణలకు పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కౌంటర్ ఇచ్చారు. ధన్‌కర్ రాజీనామా గురించి మాట్లాడవద్దు అని, చైర్ హుందాతనాన్ని ఎంతగా దిగజార్చారో తెలుసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని ప్రతి ఒక్కర్నీ గౌరవించాలని, ఇది చాలా దురదృష్టకరమన్నారు.

## తగ్గిన ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధర..




న్యూఢిల్లీ: వినియోగదారులకు ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు గుడ్ న్యూస్ చెప్పాయి. దేశ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో ఎల్పీజీ వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కిలోల వంట గ్యాస్ సిలిండర్ ధర రూ .10 తగ్గిస్తున్నట్లు సోమవారం ఉదయం ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించాయి. ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా ఇవాళ కూడా సవరించిన ధరలను ప్రకటించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,580గా ఉంది. గతంలో ఇది రూ.1,590గా ఉండేది. కోల్‌కతాలో రూ.1,694 నుంచి రూ.1,684కు తగ్గింది. ఇక ముంబైలో రూ.1,542గా ఉన్న ధర రూ.1,531.50కి దిగొచ్చింది. హైదరాబాద్‌లో కమర్షియల్ ఎల్‌పీజీ ధర రూ.1,746 నుంచి రూ.1,736కు తగ్గింది. మరోవైపు, గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పులేదు. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో వంట గ్యాస్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య ఉంది.

## అలా చేస్తే భారత్‌లో కూడా 'జిహాద్'..
### జమియత్ ఉలేమా అధ్యక్షుడు వివాదాస్పద కామెంట్స్



న్యూఢిల్లీ: జమియత్ ఉలేమా ఇ హింద్ అధ్యక్షుడు మౌలానా మహ్మూద్ మదానీ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. మైనార్టీలపై అణచివేత జరిగితే.. భారత్‌లో జీహాద్ జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, న్యాయవ్యవస్థ మైనార్టీ హక్కులను తక్కువ చేస్తోందని.. బాబ్రీ మసీదు, ట్రిపుల్ తలాక్ వంటి తీర్పులు చూస్తే.. న్యాయవ్యవస్థపై ప్రభుత్వ ఒత్తిడి ఉందనిపిస్తోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగంలో మైనార్టీలకు పొందుపర్చిన హక్కులనుబహిరంగంగా ఉల్లంఘించారన్నారు. ఈ మధ్యకాలంలో ఇలా మైనార్టీ హక్కులను తక్కువచేసే తీర్పులు చాలా వచ్చాయన్నారు. మైనార్టీల హక్కులు, న్యాయ వ్యవస్థపై ఆయన చేసినవ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. మదానీవ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ప్రార్థన స్థలాల చట్టం ఉన్నప్పటికీ కేసుల విచారణ తీరును మదానీ తప్పుపట్టారు. రాజ్యాంగాన్ని కాపాడుతున్నంతసేపు మాత్రమే సుప్రీంకోర్టు.. సుప్రీంగా (అత్యున్నతంగా) ఉంటుందని చెప్పారు. అలాజరగనప్పుడు అది సుప్రీంకాదు అంటూ వివాదాస్పదవ్యాఖ్యలు చేశారు. ''సమాజంలో జీహాద్‌ను వక్రీకరిస్తున్నారు. ప్రభుత్వం, మీడియా కలిసి ఈ పవిత్ర విధానాన్ని వక్రీకరిస్తున్నాయి. లవ్ జీహాద్, ల్యాండ్‌జిహాద్, స్పిట్‌జీహాద్.. వంటి పదాలను వాడటం తప్పు. జీహాద్ ఎప్పటికీ పవిత్రమైనదే. ఇతరుల మంచి కోసమే జీహాద్ జరుగుతుంది. అణిచివేయాలని చూస్తే జీహాద్ జరగక తప్పదు'' అని మదానీ హెచ్చరించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.

## గాజాలో ఆగని ఇజ్రాయిల్ మారణకాండ



ఇజ్రాయిల్ మారణకాండ కొనసా గుతూనేవుంది. పాలస్తీనియన్లను లక్ష్యంగా చేసుకొని గాజా స్ట్రిప్‌లో అది సాగిస్తున్న అమానవీయ దాడుల్లో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య ఆదివారం నాటికి 7100 దాటింది. క్షతగాత్రుల సంఖ్య 170965కు పెరిగింది. అమెరికా మధ్యవర్తి త్వంతో శాంతి ఒప్పందం అనంతరం కూడా ఇజ్రాయిల్ దాడులు సాగిస్తోంది. ఆదివారం నాటికి గడిచిన 24 గంటల్లో ఇజ్రాయిల్ జరిపిన ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో శాంతి ఒప్పందం తర్వాతి దాడుల్లో మరణాల సంఖ్య 356కు చేరింది. వాస్తవానికి ఈ ఏడాది అక్టోబర్ 10న కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. కానీ ఇజ్రాయిల్ దాడులు మాత్రం కొనసాగుతూనేవున్నాయి. మరోవైపు గతంలో చేసిన దాడుల వల్ల శిథిలాల కింద చిక్కుకుపోయిన మతదేహాలు బయటకు తీస్తుండడంతో మరణిం చినవారి సంఖ్య మరింత పెరుగుతోంది.




# బిజినెస్



## ప్రమాదంలో వోడాఫోన్..



ఇతర నెట్‌వర్క్ లతో పోలిస్తే, జియోలో అన్ని సౌకర్యాలు, ఆఫర్లు ఉంటున్నాయని జనాల నమ్మకం. ముఖ్యంగా నెట్‌వర్క్ విషయంలో జియోను ఎక్కువగా జనాలు ఎంచుకుంటున్నారు. ఏ మూలకు వెళ్లినా సిగ్నల్ తప్పకుండా వస్తుంది. అందుకే సామాన్యుల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ జియో జపం చేస్తున్నారు. ఇక ఆ జియో నెట్‌వర్క్ ను తట్టుకునేందుకు ఎయిర్ టెల్, వోడాఫోన్ ఐడియా, అటు బీఎస్ఎన్ఎల్ చాలా కష్టపడాల్సి వస్తోంది. అయినప్పటికీ ఈ ఇతర నెట్‌వర్క్ నుంచి కస్టమర్లను తమ వైపునకు ప్రతినెల లాగేసుకుంటుంది జియో. ఇక తాజాగా అక్టోబర్ మాసం 2025 సంవత్సరంలో కూడా జియో ప్రభంజనం సృష్టించింది. ఈ ఒక్క నెలలో 1.99 మిలియన్స్ మొబైల్ యూజర్లను సంపాదించింది జియో. అంటే దాదాపుగా 19.97 లక్షల మంది కొత్తగా అక్టోబర్ మాసంలో జియోలోకి వచ్చేశారన్న మాట. ఆ తర్వాత ఎయిర్ టెల్ 1.25 మిలియన్స్ తో దూసుకు వెళ్తోంది. అక్టోబర్ మాసంలో ఎయిర్ టెల్ కు 12.52 లక్షల కొత్త యూజర్లు తరలివచ్చారు. అటు %దీ*చీ*% కూడా మంచి పర్ఫామెన్స్ చూపిస్తోంది. అక్టోబర్ మాసంలో 2.69 లక్షల కొత్త యూజర్లను సంపాదించగలిగింది బీఎస్ఎన్ఎల్. అయితే ఈ మూడింటి కంటే చిట్ట చివరన వోడాఫోన్ ఐడియా ఉంది. అక్టోబర్ మాసంలో కొత్త యూజర్లను తెచ్చుకోవడం కాదు, ఉన్న యూజర్స్ ను కోల్పోయింది వోడాఫోన్ ఐడియా. ఈ అక్టోబర్ మాసంలో 20.83 లక్షల మందిని కోల్పోయిందని చెబుతున్నారు. వీళ్లంతా ఎక్కువ శాతం జియోకు వెళ్లినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత ఎయిర్ టెల్, కొంత మందిని ఆకర్షించగలిగిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇక ఇలా తమ యూజర్లను కోల్పోతే, వోడాఫోన్ ఐడియా కంపెనీ మరింత కష్టాల్లో పడే ప్రమాదం పొంచి ఉన్నట్లు చెబుతున్నారు.

## రూ.7 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలకు సిద్ధం



దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో, కార్పొరేట్ సంస్థల నుంచి రుణాలకు గిరాకీ మళ్లీ పెరుగుతోందని.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మిగిలిన రెండు త్రైమాసికాల్లో కార్పొరేట్ రుణాల మంజూరులో రెండంకెల వృద్ధి సాధించొచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఛైర్మన్ సి.శ్రీనివాసులు శెట్టి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రూ.7 లక్షల కోట్ల విలువైన కార్పొరేట్ రుణాలను పంపిణీ చేయనున్నామని.. 'వినియోగించని వర్కింగ్ క్యాపిటల్, కాలావధి రుణాలు' ఇందులో కలిసి ఉన్నాయని వివరించారు. పలు ప్రాజెక్టుల రుణాలు కూడా ఇందులో ఉన్నాయని స్పష్టం చేశారు. గత కొంతకాలంగా నెమ్మదించిన కార్పొరేట్ రుణాలు, జులై–సెప్టెంబరు త్రైమాసికంలో 7.1% వృద్ధి చెందాయి. అక్టోబరు–మార్చిలోనూ ఈ విభాగం రెండంకెల వృద్ధిని సాధించే అవకాశం ఉందని ఎస్‌బీఐ ఛైర్మన్ అంచనా వేశారు. ఆర్థిక కార్యకలాపాలు మెరుగుపడటం వల్ల వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు పెరుగుతున్నాయని, త్రైమాసికం వారీగా ఇది అధికమవుతున్న ధోరణి కనిపిస్తోందన్నారు. కాలావధి రుణాల విషయానికొస్తే.. ఇప్పటికే ఆమోదించిన రుణాలను పంపిణీ చేస్తున్నామని, కొన్ని ప్రాజెక్టుల రుణాలు చర్చల్లో ఉన్నాయని తెలిపారు. రుణాల వృద్ధి కోసం, 15% మూలధన లభ్యత నిష్పత్తిని కొనసాగించేందుకు వచ్చే 5–6 ఏళ్లలో బ్యాంక్‌కు ఎటువంటి ఈక్విటీ మూలధనం అవసరం లేదని వివరించారు.

## మరోసారి భగ్గుమన్న బంగారం, వెండి ధరలు.. కళ్లు తేలేస్తున్న వినియోగదారులు



బంగారం, వెండి ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ వీటి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. పసిడి రూ.1.30 లక్షల పైనే పలుకుతుండగా.. వెండి కిలో ధర రూ.1.96 లక్షలు దాటేసింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో సోమవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.660 పెరిగి రూ.1,30,480గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,570గా ఉందని బులియన్ వర్గాలు తెలిపాయి. కిలో వెండి ధర ఏకంగా రూ.4 వేలు పెరిగి రూ.1,96,000గా నమోదైంది. కాగా, అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ నెల పాలసీ కమిటీ భేటీలో వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలతో బంగారం, వెండికి డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీంతో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,218 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. దేశీయ వెండి సైతం రికార్డు గరిష్ఠానికి చేరి 57.76 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ ధరలను అనుసరించి దేశీయంగా బంగారం, వెండి ధరలు 2026లో భారీగా పతనమవుతాయనే చాన్స్ ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

### ఫండ్స్‌లో రూ.5000 పొదుపుతో రూ.1 కోటి



మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో రెండు దశాబ్దాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈక్విటీ పథకాల్లో ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ వాల్యూ ఫండ్ ఒకటి. ఈ స్కీమ్‌ను 2004, ఆగస్టు 16వ తేదీన లాంచ్ చేశారు. మార్కెట్లో ఎలాంటి పరిస్థితులు ఉన్నా ఈ స్కీమ్ స్థిరమైన రాబడులు అందిస్తూ తమ ఇన్వెస్టర్లకు భారీ లాభాలు అందించింది. ఆస్తుల పరంగా చూస్తే భారత్‌లోని టాప్–10 స్కీమ్స్‌లో ఈ ఐసీఐసీఐ ప్రూ వాల్యూ ఫండ్ ఒకటి. అలాగే ఐసీఐసీఐ ప్రూడెన్షియల్ మ్యూచువల్ ఫండ్ పోర్ట్‌ఫోలియోలో ఇదే లార్జెస్ట్ ఈక్విటీ ఫండ్. ఈ ఫండ్ లాంచ్ అయి 21 ఏళ్ల 3 నెలల 12 రోజులు పూర్తి చేసుకుంది. అప్పుడు లంప్‌సమ్ పెట్టుబడి పెట్టి ఉంటే 48.5 రెట్లు లాభాలు అందించింది. ఇక నెలవారీగా రూ.5000 చొప్పున సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పొదుపు చేసిన వారికి రూ.1 కోటికి పైగా అందించింది. వాల్యూ మ్యూచువల్ ఫండ్స్ వాల్యూ ఇన్వెస్టింగ్ స్ట్రాటజీ ఫాలో అవుతుంది. ఇందులో భాగంగా ఫండ్ మేనేజర్స్ స్టాక్స్ నష్టాల్లో ఉన్నప్పుడు వాటిల్లో ఇన్వెస్ట్ చేస్తారు. అలాంటి స్టాక్స్ దీర్ఘకాలంలో మంచి రాబడులు ఇచ్చే అవకాశం ఉంటుంది. అయితే, ఇక్కడ సైతం హైరిస్క్ ఉంటుంది. రిస్కో మీటర్‌లో వాల్యూ ఫండ్స్ వెరీ హై రిస్క్ కేటగిరీలోకి వస్తాయి. లంప్ సమ్ పెట్టుబడిపై లాంచ్ నుంచి ప్రతి ఏడాదికి 20.15 శాతం రాబడి అందించింది. రూ.10 లక్షలు ఇన్వెస్ట్ చేసి ఉంటే రూ.4,98,56,000 అవుతుంది. ఇక 3 ఏళ్లలో 21.23 శాతం, 5 ఏళ్లలో 25.18 శాతం, 7 ఏళ్లలో 19.83 శాతం, 10 ఏళ్లలో 15.76 శాతం, 15 ఏళ్లలో 16.52 శాతం, 20 ఏళ్లలో 17.53 శాతం మేర లాభాలు అందించింది. గత 21 ఏళ్లలో వార్షిక రాబడులు 18.46శాతం మేర రాబడులు ఇచ్చింది. నెల వారీగా రూ.5000 పొదుపు చేసినట్లయితే 21 ఏళ్లలో రూ.12,60,000 పెట్టుబడి అవుతుంది.

## కొత్త రికార్డుల్లో సూచీలు

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని ఉత్సాహంగా ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత అంచనాలు, దేశీయంగా కొనుగోళ్ల అండతో బుల్ దూసుకెళ్తోంది. దీంతో సూచీలు కొత్త రికార్డుల్లో పరుగులు పెడుతున్నాయి. సెన్సెక్స్ 86వేల మార్క్ దా 383 పాయింట్లు ఎగబాకి 86,089 వద్ద నిఫ్టీ 108 పాయింట్ల లాభంతో 26,311 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. నిఫ్టీలో ఎస్‌బీఐ, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్ ఇండస్ట్రీస్ రాణిస్తుండగా.. టెక్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఫైనాన్స్ ఒత్తిడికి గురవుతున్నాయి. బ్యాంక్ నిఫ్టీ తొలిసారి 60వేల మార్క్ దాటింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 89.46 వద్ద కొనసాగుతోంది.



రెండో త్రైమాసిక జీడీపీ గణాంకాలు అంచనాలను మించి వెలువడడం, ఈనెల 5న వెల్లడయ్యే ఆర్‌బీఐ ద్వైమాసిక సమీక్షలో 'రేట్ల కోత జరగొచ్చనే అంచనాలు' దేశీయ మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చాయి. అటు ఆసియా పసిఫిక్ మార్కెట్లు మిశ్రమంగా కదలాడుతున్నాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ సూచీ 0.13శాతం లాభంతో ట్రేడ్ అవుతోంది. జపాన్ నిక్కీ 1.3శాతం, దక్షిణ కొరియా కోస్పి 0.66శాతం, ఆస్ట్రేలియా ఏఎస్ఎక్స్ సూచీ 0.23శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. ఫెడ్ వడ్డీ రేట్ల కోత అంచనాలతో గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభపడ్డాయి. నాస్‌డాక్ 0.65శాతం, ఎస్అండ్‌పీ 500 సూచీ 0.54శాతం, డోజోన్స్ 0.61శాతం మేర పెరిగాయి.

## సచిన్ రికార్డుపై కన్నేసిన కోహ్లీ..

ఏకంగా 70 అవార్డులతో రాంచీ వేదికగా దక్షిణాఫ్రికా, భారత్ మధ్య జరిగిన తొలి వన్డేలో సెంచరీతో విరాట్ కోహ్లీ రెచ్చిపోయిన సంగతి తెలిసిందే. చాలా రోజుల తర్వాత విరాట్ కోహ్లీ ఈ సెంచరీ నమోదు చేసుకొని, విమర్శకుల నోళ్లకు తాళం వేశారు. అంతేకాదు 2027 వన్డే వరల్డ్ కప్ లో తాను ఆడతానని, నన్నెవరూ ఆపలేరనే సంకేతాన్ని బ్యాట్ ద్వారా ఇచ్చారు కింగ్ కోహ్లీ. ఇక ఈ తొలి వన్డేలో విరాట్ కోహ్లీ చేసిన సెంచరీ కారణంగా దక్షిణాఫ్రికాపై భారత్ అఖండ విజయాన్ని నమోదు చేసుకుంది. ఏకంగా 17 పరుగులతో భారత జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. దీంతో టెస్ట్ సిరీస్ ఓటమి బాధలో ఉన్న భారత అభిమానులకు కాస్త ఊరట లభించింది. రాంచి వేదికగా జరిగిన తొలి వన్డే మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన విరాట్ కోహ్లీకి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా దక్కింది. ఈ తరుణంలో మరో అరుదైన రికార్డుకు విరాట్ కోహ్లీ దగ్గరయ్యాడు. ఇప్పటి వరకు విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ క్రికెట్ లో మొత్తం 70 ప్లేయర్ ఆఫ్ ద అవార్డులు దక్కించుకున్నాడు. మరో ఆరు అవార్డులు సాధిస్తే, సచిన్ టెండూల్కర్ రికార్డులు బద్దలు కొట్టనున్నాడు విరాట్ కోహ్లీ. అటు 664 మ్యాచ్ లు ఆడిగిన సచిన్ టెండుల్కర్, మొత్తం 76 అవార్డులు దక్కించుకున్నాడు. విరాట్ కోహ్లీ 554 మ్యాచ్ ల్లోనే 70 అవార్డ్స్ అందుకొని చరిత్ర సృష్టించాడు. వీళ్ళిద్దరి తర్వాత జయసూర్య 58 అవార్డ్స్ తో మూడో స్థానంలో ఉండగా జాక్వేస్ కలీస్ 57 అవార్డులతో నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు రిటైర్మెంట్ ప్రకటించకుండా ఉండి ఉంటే, సచిన్ టెండుల్కర్ రికార్డును కోహ్లీ బద్దలు కొట్టడం గ్యారంటీ అంటున్నారు క్రీడా విశ్లేషకులు.




## 'చాయ్ చేసినంత ఈజీగా'.. కోహ్లీ సెంచరీ !

భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీ సాధించాడు. రోజున భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య రాంచీ వేదిక మొదటి వన్డే జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్ లో 17 పరుగులతో భారత జట్టు గ్రాండ్ విక్టరీ కొట్టింది. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా విరాట్ కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. తన 52వ సెంచరీ కూడా ఈ మ్యాచ్ సందర్భంగా పూర్తి చేసుకున్నాడు విరాట్ కోహ్లీ. దీంతో దేశ వ్యాప్తంగా విరాట్ కోహ్లీ ఆట తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. మాజీ క్రికెటర్లు అయితే, విరాట్ కోహ్లీని ఆకాశానికి ఎత్తుతున్నారు. ఈ నేపథ్యంలో విరాట్ కోహ్లీ సెంచరీ సాధించడంపై వీరేంద్ర



సెహ్వాగ్ కూడా రియాక్ట్ అయ్యారు. చాయ్ చేసినంత ఈజీగా పరుగులు చేయగలనని విరాట్ కోహ్లీ మరోసారి నిరూపించినట్లు పేర్కొన్నారు. రికార్డులను విరాట్ కోహ్లీ వెంబడించడం కాదు, ఆ రికార్డులే విరాట్ కోహ్లీని చేజింగ్ చేస్తాయని పేర్కొన్నారు వీరేంద్ర సెహ్వాగ్. అదే విరాట్ కోహ్లీ ఆకలి, ఆవేశం అంటూ వ్యాఖ్యానించారు. కింగ్ ఎప్పటికీ కింగ్ అంటూ కితాబ్ ఇచ్చారు. వీరేంద్ర సెహ్వాగ్ ఒక్కడే కాదు సునీల్ గవాస్కర్, మహమ్మద్ కైఫ్ లాంటి ప్లేయర్లు కూడా స్పందించారు. ది గోట్ అంటూ సునీల్ గవాస్కర్ పేర్కొనగా, ఓల్డ్ ఇస్ గోల్డ్ అంటూ మహమ్మద్ కైఫ్ వెల్లడించారు. ఇలా ఉండగా దక్షిణాఫ్రికా తో జరిగిన తొలి వన్డే మ్యాచ్ లో టీమ్ ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 349 పరుగులు సాధించింది. ఈ లక్ష్యాన్ని చేదించే క్రమంలో దక్షిణాఫ్రికా బాగానే పోరాడింది. కాని చివరకు 49.2 ఓవర్స్ లో 332 పరుగులు మాత్రమే సాధించి ఓడిపోయింది దక్షిణాఫ్రికా.

## కోహ్లీ ఫ్యాన్ లైఫ్ టైం మూమెంట్



దక్షిణాఫ్రికాతో ఆదివారం రోజున తొలి వన్డే మ్యాచ్ లో భారత జట్టు తలపడిన సంగతి తెలిసిందే. ఈ తొలి వన్డే మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన భారత జట్టు, 17 బంతుల తేడాతో విజయం సాధించింది. ముఖ్యంగా విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో రెచ్చిపోయాడు. రాంచీ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో చాలా కసిగా ఆడాడు విరాట్ కోహ్లీ. దానికి తగ్గట్టుగానే పరుగులు రాబట్టి, సెంచరీ నమోదు చేసుకున్నాడు. 120 బంతులు ఫేస్ చేసిన విరాట్ కోహ్లీ, మొత్తం 135 పరుగులు సాధించగలిగాడు. తన సెంచరీలో ఏడు సిక్సర్లు బాదిన విరాట్ కోహ్లీ ఏకంగా 11 బౌండరీలతో రెచ్చిపోయాడు. అయితే, ఈ మ్యాచ్ లో 52వ సెంచరీని కోహ్లీ పూర్తి చేసుకున్నాడు. దీంతో సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇక కోహ్లీ తన శతకాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయంలో ఆసక్తికర సంఘటన జరిగింది. ఉన్నఫలంగా ఓ అభిమాని ప్రేక్షకుల మధ్యలోంచి, దూసుకు వచ్చాడు. కేఎల్ రాహుల్ చూస్తూ ఉండగానే, విరాట్ కోహ్లీ కాళ్ళ పైన పడిపయాడు. వెంటనే సెక్యూరిటీ సిబ్బంది అలర్ట్ అయి, వెంటనే ఆ అభిమానిని అక్కడి నుంచి తీసుకువెళ్లింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారాయి. కాగా విరాట్ కోహ్లీ అభిమానికి ఇది లైఫ్ టైం మూమెంట్ అని కొంతమంది కామెంట్స్ చేస్తున్నారు. అభిమానాన్ని ఇలా కూడా చూపించాలా ? ఆటగాడికి ఏదైనా ఆపద జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని మరి కొంతమని నిర్వహిస్తున్నారు. కొంత మంది ఫ్యాన్స్.. కోహ్లీ కోసం ప్రాణాలు కూడా ఇచ్చేస్తారని ఇంకొంత మంది అంటున్నారు.

## ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన ఆండ్రీ రస్సెల్ కేకేఆర్ 'పవర్ కోచ్'గా కొత్త బాధ్యతలు



వెస్టిండీస్ విధ్వంసకర ఆల్‌రౌండర్, కోల్‌కతా నైట్ రైడర్స్ స్టార్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు వీడ్కోలు పలికాడు. 2026 ఐపీఎల్ మినీ వేలానికి కేవలం రెండు వారాల సమయం ఉందనగా రస్సెల్ ఈ సంచలన నిర్ణయం ప్రకటించాడు. అయితే, క్రికెటర్‌గా తప్పుకున్నప్పటికీ కేకేఆర్‌తో తన బంధాన్ని కొనసాగించనున్నాడు. జట్టు 'పవర్ కోచ్'గా కొత్త బాధ్యతలు చేపట్టబోతున్నట్లు వెల్లడించాడు.రస్సెల్ రిటైర్మెంట్ నిర్ణయంపై కేకేఆర్ సహయజమాని, బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగంతో స్పందించారు. ''అద్భుతమైన జ్ఞాపకాలకు ధన్యవాదాలు ఆండ్రీ. మా జట్టుకు నువ్వో కవచం లాంటివాడివి. కేకేఆర్‌కు నీ సేవలు మరువలేనివి. క్రీడాకారుడిగా నీ ప్రయాణంలో ఇది మరో అద్భుత అధ్యాయం. ఇకపై 'పవర్ కోచ్'గా మా కుర్రాళ్లకు నీ అనుభవాన్ని, శక్తిని పంచుతావని విశ్వసిస్తున్నాను. నీకు పర్పుల్ అండ్ గోల్డ్ జెర్సీ తప్ప మరేదీ సరిపోదు. మజిల్ రస్సెల్ ఫర్ లైఫ్!'' అంటూ షారూఖ్ ట్వీట్ చేశారు.కాగా, ఈ కొత్త బాధ్య తలు చేపట్టే ముందు తాను షారూఖ్‌తో చాలాసార్లు చర్చించినట్లు రస్సెల్ తన వీడియోలో తెలిపాడు. అభిషేక్ నాయర్ నేతృత్వంలోని కొత్త కోచింగ్ బృందంలో రస్సెల్ చేరనున్నాడు. ఈ బృందంలో షేన్ వాట్సన్, టిమ్ సౌథీ కూడా ఉన్నారు. కేకేఆర్ తరపున తన కెరీర్‌లో రస్సెల్ 2,593 పరుగులు చేయడంతో పాటు 122 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది ఆరంభంలోనే ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# సినిమా

## అఖండ 2 అదిరిపోయే బోణీ చేయాలి



డిసెంబర్ నెల వచ్చేసింది. ఏడాదిలో చివరి మంత్ కావడంతో బాక్సాఫీస్ పరంగా ఎలాంటి ఘనమైన బ్లాక్ బస్టర్లు, వీడ్కోలు దక్కుతాయోనని ఇండస్ట్రీ ఎదురు చూస్తోంది. నవంబర్ లో గర్ల్ ఫ్రెండ్, రాజు వెడ్స్ రాంబాయి, ఆంధ్రకింగ్ తాలూకా లాంటి సక్సెస్ ఫుల్ మూవీస్ ఉన్నాయి కానీ వారాల తరబడి ఉమ్మడి రాష్ట్రాల థియేటర్లను హౌస్ ఫుల్ చేసినవి లేవు. ఒకచోట వసూళ్లు బాగుంటే మరోచోట డల్లుగా కనిపిస్తాయి. కొన్ని ఏరియాలు లాభాలు చూస్తే మరికొన్ని బ్రేక్ ఈవెన్ కష్టమనేలా ఉంటాయి. మళ్ళీ పుష్ప 2, ఓజి, కాంతార 1 రేంజ్ బొమ్మ కోసం ట్రేడ్ ఆసక్తిగా వెయిట్ చేస్తోంది. దానికి శ్రీకారం చుట్టే బాధ్యత అఖండ 2 తాండవం మీదే ఉంది.కంటెంట్ మీద నమ్మకంతో ముందు రోజే ప్రీమియర్లు వేస్తున్నారు. ఏపీ తెలంగాణ వ్యాప్తంగా ఇవి ఉంటాయని నిర్మాత క్లారిటీ ఇచ్చేశారు కాబట్టి ఇవి పరిమితంగా వేస్తారనే టెన్షన్ అభిమానులకు అక్కర్లేదు. డిసెంబర్ 4 రాత్రి థియేటర్ల దగ్గర ఓ రేంజ్ లో హడావిడి ఉంటుంది. అర్ధరాత్రి వచ్చే టాక్ కోసం మూవీ లవర్స్ మాత్రమే కాదు ఇండస్ట్రీ వర్గాలు కూడా ఆసక్తిగా చూస్తాయి. పాజిటివ్ వస్తే చాలు వసూళ్ల విధ్వంసం మొదలైపోతుంది. ఎందుకంటే ఓజి తర్వాత టాలీవుడ్ కు మాస్ బొమ్మ పడలేదు. డిజాస్టర్ టాక్ వచ్చినా సరే మాస్ జాతర రెండు వారాలు స్టాండ్ అయ్యిందంటే కారణం ఆ వర్గం ఆడియన్స్ కరువే. దర్శకుడు బోయపాటి శీను కాన్ఫిడెన్స్ చూస్తుంటే డబుల్ హ్యాట్రిక్ కి శ్రీకారం చుట్టినట్టే ఉంది. కేవలం ఒక డ్యూయెట్ మాత్రమే పెట్టి మిగిలినవన్నీ ఆధ్యాత్మిక గీతాలు కంపోజ్ చేసిన తమన్ ఈసారి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో ఆడియన్స్ ని రెట్టింపు మెప్పించాల్సి ఉంటుంది.

## ఎట్టకేలకు పెళ్లి చేసుకున్న సమంత-రాజ్ నిడిమోరు..



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత డైరెక్టర్ రాజ్ నిడిమోరును పెళ్లి చేసుకుని అందరికీ షాకిచ్చింది. నేడు కోయంబత్తూరులోని ఈషా ఫౌండేషన్‌లో వీరిద్దరు ఒక్కటయ్యారు. ఈ వివాహం అతికొద్ది మంది సమక్షంలో జరిగినట్లు సినీ వర్గాలు తెలిపాయి. ఇక ఇందులో సమంత పూర్తిగా రెడ్ కలర్ చీర కట్టుకుని కనిపించి అందరి దృష్టిని ఆకర్షించగా.. రాజ్ అందుకు తగినట్లుగా రెడీ అయ్యాడని తెలుస్తోంది. మొదటి వీరిద్దరు లింగ భైరవ ఆలయంలో స్వామి దర్శనం చేసుకుని పెళ్లి బంధంలోకి అడుగుపెట్టారు. ఈ విషయం కాస్త బయటకు రావడంతో అది తెలుసుకున్న వారంతా షాక్‌కు గురవుతున్నారు. మరి కొందరు మాత్రం కంగ్రాట్స్ చెబుతున్నారు. ఇక ఈ విషయాన్ని ఈ జంట త్వరలోనే అధికారికంగా ప్రకటించి సినీ ప్రముఖుల సమక్షంలో రిసెప్షన్ కూడా చేసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. కాగా, ఇది సమంతకు, రాజ్ నిడిమోరుకు రెండో పెళ్లి కావడం గమనార్హం. ఇప్పటికే రాజ్ శ్యామాలి దేను 2015లో పెళ్లి చేసుకోగా.. వీరికి ఓ కూతురు కూడా ఉంది. ఇక ఇటీవల వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తడంతో విడిపోయినట్లు తెలుస్తోంది. ఇక అప్పటి నుంచి రాజ్ సమంతతో రిలేషన్‌ను కొనసాగిస్తున్నాడు. ఆమెతో ఉంటూ జాగ్రత్తగా చూసుకుంటున్నాడట. ఇన్నాళ్లకు వీరిద్దరు ఎవరికీ తెలియకుండా పెళ్లి చేసుకున్నారు. ఇక సమంత విషయానికొస్తే.. ఆమెకి కూడా ఇది రెండో పెళ్లి. 'ఏ మాయ చేసావే' చేసావే సినిమాతో నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కానీ వీరి కాపురం ఎక్కువ కాలం నిలవలేదు.

## 'దండోరా' 'పిల్లా'కు భారీ రెస్పాన్స్



ఓ అబ్బాయి అమ్మాయిని ప్రేమించటం కష్టం కాకపోవచ్చు.. కానీ ఆ అమ్మాయి నుంచి ప్రేమ సిగ్నల్ అందుకోవాలంటే మాత్రం నానా తిప్పలు పడాల్సిందే. ఐ లవ్ యూ చెప్పిన తర్వాత ప్రేయసి ఏమంటుందోనని పడే టెన్షన్ మామూలుగా ఉండదు. ఇలాంటి సమయంలో ప్రేమికుడికి ప్రేయసి ఓకే చెప్పేస్తే.. ఎలా ఉంటుంది.. అతని మనసు ఎలా ఊయల ఊగుతుంది. ఇద్దరు కలిసి ఎవరికీ తెలియకుండా కళ్లతో మాట్లాడుకునే మాటలు, సైగలు చూడచక్కగా ఉంటాయి. ఇంతకీ ప్రేమికుల పయనం ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే మాత్రం 'దండోరా' సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుండగా.. ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా రిలీజైన లవ్ సాంగ్ 'పిల్లా'కు సూపర్ రెస్పాన్స్ వచ్చింది.

## పెళ్లిపై కాజోల్ వివాదాస్పద కామెంట్స్



బాలీవుడ్ హీరోయిన్లు కాజోల్, ట్వింకిల్ ఖన్నా ఓ టాక్ షోలో హోస్టులుగా వ్యవహరిస్తున్నారు. ఇందులోకి పలు బాలీవుడ్ సెలబ్రిటీలను పిలిచి సందడి వాతావరణాన్ని నెలకొల్పుతూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ఇక ఇటీవల జరిగిన ఎపిసోడ్‌లో కాజోల్ పెళ్లిపై పలు కామెంట్స్ చేసి వివాదంలో చిక్కుకుంది. ''పెళ్లికి కూడా ఎక్స్‌పైరీ డేట్ ఉండాలి. ఇద్దరూ సంతోషంగా లేని పరిస్థితిలో రీన్యువల్ ఆప్షన్ ఉండటం తప్పేం లేదు. నచ్చని వారితో బలవంతంగా జీవించడం ఎందుకు?'' అని చెప్పడం పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ వ్యాఖ్యలకు ట్వింకిల్ ఖన్నా కూడా మద్దతు పలికినప్పటికీ ఈ షోలో అతిథులుగా హాజరైన విక్కీ కౌశల్, కృతి సనన్ మాత్రం దీన్ని సరైన ఆలోచన కాదని వ్యతిరేకించారు. ప్రస్తుతం కాజోల్ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు ఆమెపై తీవ్రంగా ట్రోలింగ్ మొదలెట్టారు. కాజోల్ వ్యాఖ్యలు వివాహ బంధం విలువను తగ్గించేలా ఉన్నాయని ఇలాంటి ఆలోచనలు సమాజానికే ప్రమాదకరమని ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సెలబ్రిటీలు ఏదైనా మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరిస్తున్నారు. ఇక ఇది గమనించిన కాజోల్ ఈ విషయంపై స్పందించింది. తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకోవద్దంటూ క్లారిటీ ఇచ్చింది.

## నేను విజయ్‌కి సలహాలిచ్చే స్థాయిలో లేను



కోలీవుడ్ స్టార్ హీరో కమల్ హాసన్ కేరళలో జరిగిన హార్టస్ ఆర్ట్ అండ్ లిటరేటర్ ఫెస్టివల్‌కు హాజరయ్యారు. ఇందులో పలు ప్రశ్నలు ఎదురవగా.. ఆయన సమాధానాలు చెప్పారు. అంతేకాకుండా కొత్తగా పార్టీ స్థాపించి రాజకీయాల్లోకి రాబోతున్న విజయ్‌కి ఏమైనా సలహాలు ఇస్తారా? అని యాంకర్ ప్రశ్నించగా.. ఈ విషయంపై స్పందిస్తూ.. ఉనా సోదరుడు విజయ్‌కి సలహాలిచ్చేందుకు ఇది సరైన సమయం కాదు. నేను ఆయనకు సలహాలిచ్చే స్థాయిలో లేను. అతనికి నాకు ఎంతో అనుభందం ఉంది. అనుభవమే అన్నింటి కంటే గొప్ప గురువు, మనుషులు పక్షపాంగా ఉంటారేమో కానీ అనుభవానికి అటువంటి హద్దులు ఉండవు. అనుభవమే అన్ని పాఠాలను నేర్పిస్తుంది'' అని అన్నారు. కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యక్షంగా విమర్శించకపోయినా, పరోక్షంగా విజయ్‌ని రాజకీయ వాతావరణం ఎలా ఉండబోతుందో అప్రమత్తం చేసినట్లుగా అనిపిస్తుంది. అయినా కూడా విజయ్ ప్రతిష్టను దెబ్బతీయకుండా, విమర్శలు చేయకుండా, ఎంతో గౌరవంగా స్పందించడం కమల్ వ్యక్తిత్వాన్ని మరింత ఎత్తులో నిలబెట్టింది. ఈ వ్యాఖ్యలు బయటకు వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పెద్ద చర్చ మొదలైంది. కొంతమంది షాక్ అవుతూ కమల్ పరోక్షంగా విజయ్‌కి 'పాలిటిక్స్ ఈజీ కాదు' అని చెప్పారని అభిప్రాయపడుతుండగా, మరికొందరు ఉఇది పెద్దమనిషి చేసిన సాఫ్ట్ వార్నింగ్'' అని వ్యాఖ్యానిస్తున్నారు. సినీ పరిశ్రమలో ఇద్దరూ పెద్ద స్టార్‌లు కావడంతో, రాజకీయ రంగంలో వారు ఎలా ముందుకు వెళ్తారనేది అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. విజయ్ కొత్త పార్టీపై ప్రజలలో భారీ ఆసక్తి ఉండగా, కమల్ హాసన్ నుంచి వచ్చిన ఈ స్పందన రాజకీయ వర్గాల్లో కూడా హాట్ టాపిక్‌గా మారింది.

## అరడజను రిలీజులతో దిల్ రాజు ప్లానింగ్



గత ఏడాది సంక్రాంతికి వస్తున్నాంతో ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్, గేమ్ ఛేంజర్ రూపంలో డిజాస్టర్ ఒకేసారి చవిచూసిన దిల్ రాజు బ్యానర్ తర్వాత స్పీడ్ తగ్గించింది. డిస్ట్రిబ్యూషన్ పరంగా యాక్టివ్ ఉన్నప్పటికీ ప్రొడక్షన్ మాత్రం నెమ్మదిగా అడుగులు వేస్తోంది. నితిన్ తమ్ముడు ఊహించని షాక్ ఇవ్వ డం దిల్ రాజుకి పెద్ద స్ట్రోక్. కార్తీ ఖైదీ రేంజ్ లో దీని మీద నమ్మకం పెట్టు కుంటే అంత దారుణంగా పోతుందని ఎక్స్ పెక్ట్ చేయలేదు. దెబ్బకు నితిన్ తోనే అనుకున్న ఎల్లమ్మని పెండింగ్ లో పెట్టి దేవిశ్రీ ప్రసాద్ ని హీరోగా పరిచయం చేయడం దగ్గర ఆగిపోయింది. దీనికి సంబంధించి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ ఏడాది ఎలా ఉన్నా 2026లో ఎస్వీసి దూకుడు ఓ రేంజ్ లో ఉండబోతోంది. గోవాలో జరుగుతున్న ఫిలిం ఫెస్టివల్ లో పాల్గొన్న దిల్ రాజు, శిరీష్ మాటలను బట్టి చూస్తే ఇది స్పష్టమవుతోంది. అక్షయ్ కుమార్ హీరోగా సంక్రాంతికి వస్తున్నాం హిందీ రీమేక్ దాదాపు ఫిక్స్ అయిపోయింది. సల్మాన్ ఖాన్ – దర్శకుడు వంశీ పైడిపల్లి ప్రాజెక్టు తాజాగా లాక్ చేశారు. వకీల్ సాబ్ తర్వాత పవన్ కళ్యాణ్ తో మరో మూవీ ట్రై చేస్తున్న దిల్ సోదరులకు గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టే కనిపిస్తోంది. విజయ్ దేవరకొండ రౌడీ జనార్ధనతో పాటు ఆశిష్ మూవీ ఒకటి, ఎల్లమ్మ కూడా వచ్చే సంవత్సరమే బాక్సాఫీస్ మీద దాడి చేయబోతున్నాయి. ఇలా మొత్తం అరడజను రిలీజులతో దిల్ రాజు సంస్థ కళకళలాడనుంది. ఎలాగూ డిస్ట్రిబ్యూషన్ కార్యకలాపాలు కొనసాగుతాయి. సంక్రాంతి బరిలో ఉన్న మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు నైజామ్ హక్కు లు దిల్ రాజు ఖాతాలోనే చేరాయి. వేరేవి కూడా ట్రై చేస్తున్నారు. పెద్ద ఎత్తున పెద్దిని తీసుకునే ప్లాన్ లో కూడా ఉన్నారట. మైత్రి ప్రొడ క్షన్ పార్ట్ నర్ కాబట్టి ఏ మేరకు దక్కుతుందో చూడాలి. కన్నడ నుంచి వచ్చిన హోం బాలే, కెవిఎన్ లాంటి సంస్థలు దూసుకుపోతున్న టైంలో దిల్ రాజు లాంటి అగ్ర నిర్మాతలు ఈ మాత్రం పికప్ చేయడం చాలా అవసరం. పెట్టుబడులు వందల కోట్లలో ఉండబోతున్నాయి.

## ఆ ప్రదేశాన్ని తెలుగు వాళ్ళు నాశనం చేస్తున్నారు

టాలీవుడ్ నటులు కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఇటీవల రాజమౌళి హనుమాన్‌పై చేసిన కామెంట్స్ ఎంత దుమారం రేపాయో ప్రత్యేకంగా చెప్పాల్సి పని లేదు. అలాగే ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన హనుమాన్ భక్తులు ఆయనపై విమర్శలు చేశారు. అంతేకాకుండా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా ఈవివాదం ఇంకా కొనసాగుతుండగా.. మరో నటుడు తెలుగు వారి వల్లే ఓ పవిత్ర ప్రదేశం నాశనం అవుతుందని చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. అసలు విషయంలోకి వెళితే.. నటుడు శివాజీరాజా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎన్నో చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం పలు చిత్రాల్లో తండ్రి పాత్రల్లో నటిస్తూ తన నటనతో అందరినీ కన్నీరు పెట్టుకునేలా చేస్తున్నారు. ఇటీవల ఓ విలేజ్ ప్రేమ కథగా తీసిన 'రాజ్ వెడ్స్ రాంబాయి' చిత్రంలో హీరోగా తండ్రిగా నటించి ప్రశంసలు అందుకున్నారు.

తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శివాజీ రాజా అరుణాచలం గురించి షాకింగ్ కామెంట్స్ చేశారు. మేము అరుణాచలంకు గత 30 ఏళ్లుగా వెళ్తూనే ఉన్నాం. నాకు అక్కడ భూమి కూడా ఉంది. ఇల్లు కట్టాలని అనుకున్నా సాధ్యపడలేదు. నేను, మా మిసెస్, మా వాళ్లు వెళ్లితే ఎలాంటి హంగులు లేకుండా దండం పెట్టుకుని రావడం మా అలవాటు. నేను, రాజా రవీంద్ర కూడా అక్కడికి రెగ్యులర్‌గా వెళ్తాం. ఈ మధ్య చాలా మంది అరుణాచలం ను ఒక టూరిస్ట్ ప్లేస్‌లా చూస్తున్నారు. ''ఒక్కసారి వెళ్లి చూద్దాం'', ''వెకేషన్ ట్రిప్ లా చేద్దాం'' అంటూ ఆసక్తితో వెళ్లేవాళ్లు పెరుగుతున్నారు.కానీ వాళ్లు వెళ్లిన తర్వాత అక్కడి వాతావరణం మెల్లగా మారిపోతుంది. రమణాశ్రమం అసలు చాలా సైలెంట్‌గా, ప్రశాంతంగా ఉండే ప్రదేశం. వెంకటేష్, ఇళయ రాజా వంటి వారు కూడా అక్కడికి ప్రశాంతంగా ఉండటం కోసం వచ్చి వెళ్లిపోతారు.

